
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట
20
బుధవారం 3 జనవరి 2018



సిద్దిపేటలో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాల అనుబంధ ఆస్పత్రి



ప్రతిఫలానికి ముహూర్తం

- ఉగాదికి 2వేల డబుల్ ఇళ్ల అందజేత
- గజ్వేల్‌లో కూత పెట్టనున్న రైలు
- వైద్య కళాశాలలో తరగతులు
- అక్టోబర్‌లో ప్రారంభం దిశగా కలెక్టరేట్, కమిషనరేట్ భవనాలు
- ప్రారంభానికి సిద్ధంగా పోలీసు కమాండ్ కంట్రోల్ రూం కార్యాలయం
- జిల్లాను ముద్దాడనున్న గోదారి నీళ్లు
- హరీశ్‌రావు మార్గదర్శనంలో పనులు

5



కొనసాగుతున్న రైల్వేలైను పనులు

సిద్దిపేటలో తుదిదశకు చేరిన రెండువేల డబుల్ బెడ్‌రూం ఇళ్లు

సిద్దిపేట జిల్లా చరిత్రలో 2018వ సంవత్సరం సువర్ణాక్షరాలతో లిఖించబడనుంది. కొత్తగా ఏర్పడిన జిల్లానే అయినప్పటికీ రాష్ట్రంలోని 30 జిల్లాలకు ఆదర్శంగా ఉంది. 15 నెలల వ్యవధిలోనే ఎన్నో రికార్డులు ఈ జిల్లాలో నమోదయ్యాయి. నూతనంగా అడుగుపెట్టిన ఈ ఏడాదిలో జిల్లా కీర్తిని నలుదిశలా చాటేలా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందనున్నాయి.

– ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట



ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌ను కలిసి పూలబొకేను అందజేస్తున్న ఎర్రోల్ల శ్రీనివాస్

సిద్దిపేట జిల్లాకు మరో పదవి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ఎర్రోల్ల శ్రీనివాస్

4



102 జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ ద్వారా ప్రసూతి అయిన మహిళను ఇంటికి తీసుకెళ్తున్న దృశ్యం (ఫైల్)

సెంటర్ స్ప్రెడ్

బాలింతల సంరక్షణకు జననీ అంబులెన్స్ సేవలు

- విశిష్ట సేవలందిస్తున్న '102'
- 25 కి.మీ. మేరకు ఉచితంగా గమ్యం వరకు చేరవేత
- ఆనందం వ్యక్తం చేస్తున్న బాలింతలు
- సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులు

ధీశాలి సావిత్రీబాయి పూలే

- పురుషాధిక్య సమాజంపై పోరు బావుటా
- మహిళా అక్షరాస్యత, సాధికారత కోసం కృషి
- దేశంలోనే తొలిమహిళా ఉపాధ్యాయురాలిగా సేవలు
- నేడు 187వ జయంతి

సెంటర్ స్ప్రెడ్‌లో





వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంకట్రామారెడ్డి తదితరులు

భూసేకరణపై ప్రతిరోజు సమీక్షించాలి

- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎస్. ఎస్పీసింగ్

4 లో

పందిరి సాగుతో రైతే రాజు


వెంకటాపూర్‌లో పందిరి సాగు పద్ధతిలో సాగు చేసిన సొరకాయ పంట

కూరగాయల సాగులో ఆదర్శం.. వెంకటాపూర్ రైతులు

- ఎకరాలో సాగు.. రూ.1.30 లక్షల ఆదాయం
- వరికి స్వస్తి ఆరుతడి పంటల వైపే అన్నదాతల మొగ్గు
- పొలం వద్దే కొనుగోలు చేస్తున్న వ్యాపారులు
- 130 ఎకరాల్లో సాగు

నంగునూరు, జనవరి2: కూరగాయల సాగులో వెంకటాపూర్ రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల నుంచి వచ్చే కొద్దిపాటి నీటితో వరి సాగుచేసి నష్టపోకుండా డ్రిప్, స్ప్రిక్లర్లు, పందిరి సాగుతో కూరగాయలు పండిస్తున్నారు. తక్కువ


టమాటలను ఆటోలో లోడు చేస్తున్నరైతు



డ్రిప్ ద్వారా సాగ్తు చేస్తున్న టమాటా తోట, వృత్తంలో కాకర తోట

ఖర్చుతో అధిక లాభాలు గడిస్తున్నారు. వెంకటాపూర్‌లో కొన్ని సంవత్సరాలుగా కూరగాయలే అధికంగా పండిస్తున్నారు. వరి సాగు చేయడం వల్ల, ఎండాకాలంలో పంట చేతికి వచ్చే దశలో నీరు అందక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుకే డ్రిప్, పందిరి సాగు పద్ధతుల్లో కూరగాయలు సాగు చేస్తున్నారు. ఎకరాకు సరిపడే నీటితో బిందుసేద్యంతో నాలుగు ఎకరాల్లో కూరగాయలు పండిస్తున్నారు. ఎకరా సాగుపై ఏటా రూ.1.3 లక్షలు సంపాదిస్తున్నారు.

పందిరి సాగు

పందిరి సాగు కోసం ఎకరం భూమిలో 180 రాయి కనీలు పాతి, మూడు క్వింటాళ్ల వైరుతో పంది
రి అల్లాలి.
సుమారు రూ. 1.8 లక్షలు ఖర్చవుతుంది. రూ. లక్ష వరకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది. రూ.80 వేలు రైతు చెల్లించాల్సి ఉంటుంది. పందిరి సాగు ద్వారా సొరకాయ, బీర, కాకర, టమాటా పండించవచ్చు. ఇలా సాగు చేయడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలను సాగు చేయవచ్చు. పందిరి సాగులో మల్చింగ్ విధానం వల్ల పాలిథిన్ కవర్లు పరిచి, హోల్ చేసి ఎండ తగులకుండా విత్తనాలు నాటాలి. దీంతో కలుపు మొక్కల సమస్య ఉండదు. డ్రిప్ పద్ధతిలో నీటిని సరఫరా చేయొచ్చు. ట్రాక్టర్‌తో దున్నేందుకు అనుకూలంగా ఉంటుంది. రైతులు వరి సాగుకు స్వస్తి చెప్పి ఆరుతడి పంటలను సాగు చేస్తే అధిక దిగుబడితో పాటు లాభాలు పొందవచ్చు. గతంలో కూరగాయలను రైతులు మార్కెట్‌కు వెళ్లి అమ్మేవారు. ప్రస్తుతం వ్యాపారులే రైతుల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. వ్యాపారులకు ఫోన్ చేసి గిట్టుబాటు ధర ఉంటేనే రైతు కూరగాయలను అమ్ముతున్నాడు. రైతు వద్దకే వ్యాపారులు రావడం వల్ల వారికి రవాణా చార్జీలు మిగులుతాయి. వెంకటాపూర్‌లో సుమారు 100మంది రైతులు 130 ఎకరాల్లో మల్చింగ్, డ్రిప్, పందిరి సాగు విధానంతో కూరగాయలు పండిస్తున్నారు. ఇక్కడ ప్రధానంగా టమాట, సొరకాయ, బీర, మిర్చి, కాకర పండిస్తూ అధిక లాభాలు పొందుతున్నారు. ప్రతి రోజూ రైతుల తోటల వద్దకే వరంగల్, కరీంనగర్, హైదరాబాద్ నుంచి వ్యాపారులు వచ్చి ట్రాలీ ఆటోల్లో కూరగాయలను తీసుకెళ్తారు. వేర్వేరు కూరగాయలు సాగు చేయడం వల్ల ఒకటి ధర పలుకకున్న మరో దానిపై లాభం పొందవచ్చు.

కోల్డ్ స్టోరేజీని ఏర్పాటు చేయాలి



కూరగాయలు కుళ్లిపోకుండా మండలాల వారిగా కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలి. కూరగాయలు పండించే రైతులకు ప్రత్యేక రాయితీలు కల్పించాలి. ప్రభుత్వం ప్రోత్సహిస్తే అన్ని రకాల కూరగాయలు పండిస్తాం. సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లతోపాటు, యంత్రాలు కూడా మంజూరు చేయాలి.

– సురేందర్‌రెడ్డి, రైతు

రైతుకు గిట్టుబాటు లేదు



ఆరుగాలం కష్టించి పంట చేతికొచ్చే దశలోనే టమాటా ధర తగ్గి గిట్టుబాటు కావడం లేదు. ఒకప్పుడు రూ. వందకు కిలో పలికిన టమాట ప్రస్తుతం రూ. పది కూడా పలకడం లేదు. ప్రభుత్వం టమాటాకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలి.

– నర్సింలు, రైతు, వెంకటాపూర్

ప్రభుత్వమే మద్దతు ధర కల్పించాలి



ప్రభుత్వం టమాటాకు కుడా మద్దతు ధర కల్పించాలి. మార్కెట్‌లో దళారులు చెప్పిన ధరకే రైతులు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. అన్ని రంగాల్లో రైతులకే అన్యాయం జరుగుతున్నది. కనీసం కిలో టమాటకు రూ. 25 తక్కువ కాకుండ చెల్లించాలి.

– నర్సింహరెడ్డి, రైతు

చిగురించిన అన్నదాతల ఆశలు

- బిందు, తుంపర సేద్యంతో లాభాల బాటలో రైతన్నలు
- తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో సాగు
- ప్రభుత్వ ప్రోత్సాహంతో రైతుల మొగ్గు

కోహీర్: భూగర్భజలాలు అడగంటుతుండడంతో రైతులు బిందు, తుంపర సేద్యం వైపు మొగ్గు చూపుతున్నారు. నియోజకవర్గంలోని జహీరాబాద్, ఝరాసంగం, న్యాల్‌కల్, కోహీర్ మండలాల్లోని ఆయా గ్రామాల్లో రైతులు బిందు సేద్యంతో సాగు చేస్తూ అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో తెలంగాణలో బిందు సేద్యం, తుంపర సాగు విస్తరిస్తున్నది. ఈ తరహా సేద్యంతో తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంట సాగు చేయొచ్చు. మైక్రో ఇరిగేషన్, ఉద్యాన శాఖ సంయుక్తంగా బిందు సేద్యం, తుంపర్ల సాగును ప్రోత్సహిస్తున్నాయి. జహీరాబాద్ నియోజకవర్గంలోనే వేల ఎకరాల్లో బిందు సేద్యంతో సాగు చేస్తున్నారు. మొక్కకు అవసరయ్యే నీరు మాత్రమే క్రమ పద్ధతిలో అందించే విధానాన్ని సూక్ష్మ నీటి పారుదల పద్ధతి అంటారు. ఇందులో బిందు సేద్యం, తుంపర్ల సేద్యం ముఖ్యమైనవి. బిందు


డ్రిప్‌తో నిరందిస్తూ సాగు చేసిన బంతిపూల తోట

సేద్యం వల్ల నీటితో పాటు విద్యుత్ కూడా ఆదా అవుతుంది. అధిక దిగుబడులు రావడంతోపాటు ఎరువులు, కూలీ ఖర్చులూ తగ్గుతాయి. చీడపీడలు తక్కువగా ఉండడంతో పురుగు మందుల కోసం డబ్బు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. ఈ పద్ధతి ద్వారా మామిడి, ద్రాక్ష, దానిమ్మ, అరటి, జామతో పాటు వాణిజ్య పంటలైన చెరుకు, మిరప, అలుగడ్డ, అల్లం, పసుపు, కూరగాయలు, పూల తోటలు సాగు చేసుకోవచ్చు.

ప్రభుత్వ ప్రోత్సాహం

ప్లాస్టిక్ పైపుల ద్వారా నీటిని స్ప్రింక్లర్లు, నాజిల్స్ తో మొక్కలపైన స్ప్రే చేయడమే తుంపర సేద్యం. ఈ పద్ధతిలో నూనె గింజలు, వేరుశనగ, కూరగాయ పంటలను పండించొచ్చు. బహుళ ప్రయోజనాలు ఉండడం, ప్రభుత్వ ప్రోత్సాహం లభించడంతో వేలాది మంది రైతులు బిందు సేద్యం, తుంపర సేద్యంపై మక్కువ చూపుతున్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులు దరఖాస్తు చేసుకుంటే 100 శాతం సబ్సిడీ ఇస్తున్నారు. సన్న, చిన్నకారు రైతులకు 90 శాతం, ఎక్కువ భూమి ఉండే రైతులకు 80శాతం సబ్సిడీ ఇస్తున్నారు. కానీ జీఎస్టీ వల్ల రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. డ్రిప్ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు జీఎస్టీ చెల్లింపు కోసం ఎకరానికి అదనంగా రూ. 5,000 ఖర్చవుతుంది.


స్ప్రింక్లర్లతో నీరందిస్తూ సాగు చేస్తున్న ఉల్లిగడ్డ

బిందు సేద్యంతో సత్ఫలితాలు



గతంలో వర్షాలు లేక నీరందక పంటలు చేతికి వచ్చేవి కావు. బిందు సేద్యంతో పరిస్థితి మారింది. మా పొలంలో ప్రస్తుతం అల్లం, ఆలుగడ్డ, టమాట పంటలను బిందు సేద్యం ద్వారా సాగు చేస్తున్నాం. దీంతో నీరు వృథా కాకుండా పంటకు అవసరమైన మేరకే నీరు అందడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి.

–సత్యనారాయణ,బిలాల్‌పూర్

జీఎస్టీ భారాన్ని ప్రభుత్వమే భరించాలి



సబ్సిడీపైన డ్రిప్ పరికరాలు అందజేస్తున్నప్పటికీ జీఎస్టీ ప్రభావంతో ఎకరానికి రూ. 5,000 అదనంగా ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తున్నది. దీంతో సన్నకారు రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. జీఎస్టీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

–సాయిలు, రైతు, నాగిరెడ్డిపల్లి

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 'థాట్ ఫర్ టుడే'

సిద్దిపేట, జనవరి 2: బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకమైన సూక్తులతో వ్యక్తుల్లో ప్రేరణ కలిపించేందుకు నిర్వహించే 'థాట్ ఫర్ టుడే' కార్యక్రమాన్ని మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ థాట్ ఫర్ టుడేలో భాగంగా స్థానిక ప్రభుత్వ కార్యాలయాలు, గ్రంథాలయాలు, బస్‌స్టేషన్ ఆవరణలో బోర్డులను ఏర్పాటుచేసి నిత్యం స్ఫూర్తిని కలిగించే ప్లకార్డులను ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ నరేందర్, బ్రహ్మకుమారీస్ సంస్థ ప్రతినిధులు స్వప్న, బీకే.ఓంకారం, బీకే.మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని వేధిస్తున్న యువకుడిపై కేసు

సిద్దిపేట క్రైం, జనవరి 2: విద్యార్థిని వేధిస్తున్న యువకుడిపై కేసు నమోదు చేసినట్టు టూటౌన్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. టూ టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిని పూర్వవిద్యార్థి ప్రేమించాలంటూ రెండేళ్లుగా ఒత్తిడి చేస్తున్నాడన్నారు. బాధిత విద్యార్థిని ఫిర్యాదుతో ఆ యువకుడిపై కేసు నమోదు చేశామన్నారు.

మల్లన్న రెండు రోజుల ఆదాయం రూ.11.26 లక్షలు

- రికార్డుస్థాయిలో కానుకలు



మల్లన్నను దర్శించుకుని బయటకు వస్తున్న భక్తులు

చేర్యాల, జనవరి 2: కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయ సందర్శనార్థం ఆది, సోమవారాల్లో వేలాది మంది భక్తులు తరలివచ్చిన క్రమంలో రికార్డుస్థాయిలో ఆలయానికి ఆదాయం సమకూరింది. సాధారణంగా ఆదివారం భక్తుల రద్దీతో రూ.6.27 లక్షల ఆదాయం సమకూరింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని స్వామిని దర్శించుకోడానికి భారీగా భక్తులు తరలివచ్చారు. ప్రత్యేక దర్శనాలు, ప్రసాద విక్రయాలు తదితరాలకు రూ.4.99 లక్షలు ఆదాయం సమకూరినట్లు ఆలయవర్గాలు తెలిపాయి.



గవర్నర్ నరసింహన్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి చందు – చేర్యాల

చేర్యాల, కొమురవెల్లిలో మండలాల్లో

మూలుగుతున్న 'స్వచ్ఛత'

- పూర్తిస్థాయి అందుబాటులోకి రాని వ్యక్తిగత మరుగుదొడ్లు
- హడావుడి నిర్మాణాలతో నాణ్యతా ప్రమాణాలపై ప్రభావం
- పలు గ్రామాల్లో ఇంకా కొనసాగుతున్న పనులు
- మరికొంత మంది ఇంకా ఆరుబయటకే పయనం
- అందని బిల్లులు, రూ.2 కోట్ల మేర బకాయిలు
- ఓడీఎఫ్ ప్రకటనతో అప్‌లోడ్ కాని మరిన్ని మరుగుదొడ్ల వివరాలు





చేర్యాల మండలం ముస్త్యాలలో మరుగుదొడ్డి నిర్మాణంలో సిమెంట్, ఇటుకల మధ్య ఏర్పడిన ఖాళీ, ఇంకా పనులు పూర్తికాని మరుగుదొడ్డి, మర్రిముచ్చాలలో ఓ ఇంటి ఆవరణలో పడేసిన సిమెంట్ గాజులు

చేర్యాల, జనవరి 2: బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని మంత్రి హరీశ్‌రావు, జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి ప్రత్యేక చొరవ వహించి మరుగుదొడ్ల నిర్మాణాలతో ఓడీఎఫ్ జిల్లాగా తీర్చిదిద్దినా ప్రజల భాగస్వామ్యం, ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయలోపం కారణంగా చేర్యాల, కొమురవెల్లి మండలాల్లోని పలు గ్రామాల్లో స్వచ్ఛత ఇంకా మూలుగుతూనే ఉంది. ఆత్మగౌరవ విషయమే అయినా ప్రజల్లో అవగాహన లోపానికి తోడు ఇతరత్రా పనుల్లో నిమగ్నమై మరుగుదొడ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో ఈ పథకం అపసోపాలు పడుతోంది. ఓడీఎఫ్ జిల్లా కోసం యుద్ధప్రాతిపదికన నిర్మాణాలు చేపట్టిన క్రమంలో పలువురు నాణ్యత, ప్రమాణాలకు తిలోదకాలివ్వడంతో ఇంకా అవి అందుబాటులోకి రాకుండా పోయాయి. పలువురు లబ్ధిదారులు వాటర్ క్యూరింగ్‌తో పాటు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంతో టాయిలెట్లు నిరుపయోగంగా మారాయి. పలు గ్రామాల్లో ఇంకా ఆరుబయటకే వెళుతున్నారు. బిల్లుల విడుదలలో కూడా జాప్యం నెలకొనడంతో పనుల పూర్తికి ఆనాసక్తి కనబరుస్తున్నారన్న ప్రచారం సాగుతుంది. వివరాలిలా ఉన్నాయి. సిద్దిపేట జిల్లా ఓడీఎఫ్ ప్రకటనకు సుమారు18వేలు మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు మండలాల్లో సుమారు 8వేలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి పలుమార్లు సమీక్షా సమావేశాలు నిర్వహించడంతో పాటు 200మంది జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులను కేటాయింప చేశారు. మేస్త్రీల కొరత, సామాగ్రి సరఫరాలో ఇబ్బం దులు నెలకొన్నా ఎప్పటికప్పుడు పర్యవేక్షణతో పనులు ప్రారంభింపచేసి వేగవంతానికి చర్యలు తీసుకున్నారు. చేర్యాల, కొమురవెల్లి మండలాలలో 5731 మరుగుదొడ్ల పనులు చేపట్టారు. కానీ 4800 పైచిలుకు నిర్మాణాల విషయాన్ని అప్‌లోడ్ చేశారు. వీటికి రూ.6.22 కోట్లు వ్యయం కాగా, రూ.4.93 కోట్లు విడుదల చేశారు. ఇంకా సుమారు రూ.2కోట్లమేర బిల్లులు రావాల్సి ఉంది. సుమారు 700 మరుగుదొడ్ల వివరాలు ఇంకా అప్‌లోడ్ చేయాల్సి ఉంది. వాటికి సంబంధించిన బిల్లులు రావాల్సి ఉండటంతో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారు. గతంలోనూ ఆయా గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టినా బిల్లుల చెల్లింపులో జాప్యంతో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. మరికొంతమంది ఆరుబయటకు వెళుతున్నందున గస్తీ నిర్వహిస్తుండటం చర్చనీయాంశంగా మారింది. ఇందుకు చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్ పూలు ఇచ్చి బహిరంగ మలవిసర్జన చేయకూడదని సూచించడం నిదర్శనం. రెండు మండలాల్లోని ప్రతి గ్రామంలో నిర్మాణాలు నిర్వహిస్తున్నారు. పలువురి ముంగిళ్లలో ఇప్పటికీ సిమెంట్ గాజులు అలానే ఉన్నాయి.

స్పెషల్‌డ్రైవ్‌తో ప్రయోజనం

నిర్మాణాల కోసం చేపట్టిన మాదిరిగానే పరిశీలనకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తేనే మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చే పరిస్థితులున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తున్నప్పటికీ అంతగా శ్రద్ధ చూపడం లేదన్న ప్రచారం కొనసాగుతోంది. సమీక్షా సమావేశాల్లో అధికారులు సూచించిన మాదిరిగా ఎప్పుడు డ్రైవ్ నిర్వహిస్తారోనని ఎదురు చూస్తున్నారు.

కాలంతో నడిచేవాడే ప్రజల మదిలో పదిలం

- శ్రీచక్ర సేవాసమితి కన్వీనర్ కోమటిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి

దుబ్బాక, జనవరి 2: సమాజం కష్టసుఖాల్లో నిలబడి, కాలంతో నడిచే ప్రజానాయకుడే ప్రజల మదిలో పదిలంగా ఉంటాడని శ్రీచక్ర సేవాసమితి కన్వీనర్ కోమటిరెడ్డి వెంకటనర్సింహారెడ్డి(కేవీఎన్‌రెడ్డి) అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ అతిథిగృహంలో సీనియర్ టీఆర్ఎస్ నాయకుడు ఆర్.రాజమౌళి చేతుల మీదుగా క్యాలండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రాజమౌళిని ఆయన సన్మానించారు. ప్రజల సంక్షేమాన్ని కోరేవాడే నాయకుడన్నారు. తెలంగాణ ఉద్యమంలో న్యాయపోరాటం ఉందని, అందుకే కాలంతో పోటీపడి తెలంగాణను సాధించడంలో సీఎం కేసీఆర్ సఫలీకృతులయ్యారన్నారు. సీఎం కేసీఆర్ అందించే సంక్షేమ ఫలాలు బంగారు భవిత వైపు నిలుపుతుందన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టుకు 2018 ఒక వేదికగా నిలుస్తుందన్నారు. మంత్రి హరీశ్‌రావు రేయింబవళ్లు శ్రమించి, ప్రాజెక్టు పనులు ఉరికిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రాజమౌళి, ఎమ్మార్పీఎస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి దొమ్మాట ఎల్లం మాదిగ, జైశ్రీరాం యూత్ నాయకులు కాల్వనరేష్ తదితరులున్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

'వీరన్న జయంతి సభలను ఘనంగా నిర్వహించాలి'

దుబ్బాక జనవరి 2: కామ్రేడ్ మారోజు వీరన్న జయంతి సభలను జనవరి 1 నుంచి 31 వరకు గ్రామాల్లో నిర్వహిస్తున్నట్లు సీపీయూఎస్ఐ రాష్ట్ర అధికార ప్రతినిధి మోతే రాజన్న తెలిపారు. మంగళవారం దుబ్బాకలోని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మారోజు వీరన్న జయంతి సభల కరపత్రాలను విడుదల చేశారు. దేశంలో అణగారిన కులాలకు రాజ్యాధికారం దక్కినప్పుడు నిజమైన స్వాతంత్ర్యమని వీరన్న కలలుగన్నారన్నారు. ప్రతిఒక్కరూ వీరన్న అడుగుజాడల్లో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయూఎస్ఐ నాయకులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న నాయకులు

కొమురవెల్లిలో చోరీ

చేర్యాల, జనవరి 2: కొమురవెల్లి శివారులోని కిరాణా షాపులో మంగళవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు సుమారు రూ.15వేలు నగదు, సామగ్రిని అపహరించుకుపోయారు. చేర్యాల పట్టణానికి చెందిన ఎండీ ఎక్బాల్ కొంతకాలంగా కొమురవెల్లి శివారులోని ఎల్లమ్మ ఆలయం ఎదురుగా రేకుల షెడ్డులో కిరాణా షాపు నడుపుతున్నాడు. సోమవారం రాత్రి షాపును బంద్ చేసి వెళ్లిన ఎక్బాల్ మంగళవారం ఉదయం వచ్చి చూడగా, వస్తువులు చిందరవందరగా పడిఉండటంతో ఆందోళనకు గురయ్యాడు. పోలీసులకు సమాచారం అందించాడు. ఎస్ఐ సతీశ్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.



వివరాలు తెలుసుకుంటున్న ఎస్ఐ సతీశ్

పోలీస్ 30 యాక్ట్ అమలు


సీపీ శివకుమార్

సిద్దిపేట క్రైమ్, జనవరి 2 : సిద్ది పేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి 1 నుంచి 30 వరకు పోలీస్ యాక్టు 30(ఎ) అమలులో ఉంటుందని పోలీస్ కమిషనర్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదన్నారు. ఒకవేళ నిర్వహించాల్సి వస్తే ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. అనుమతి లేకుండా పైకార్యక్రమాలు నిర్వహించినచో చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని తెలిపారు.

క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి


ఎంపీటీసీ సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఈటెల రాజేందర్

జోగిపేట, జనవరి2: ఉమ్మడి మెదక్ జిల్లా ఎంపీటీసీ సభ్యుల ఫోరం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్ష, ఉపాధ్యక్షులు సీహెచ్.ప్రభాకర్ రెడ్డి, రమేశ్ కోరిక మేరకు మంత్రి, మంగళవారం తన అధికారిక నివాసంలో క్యా లెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎంపీటీసీల ఫోరం ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై ఆర్‌డీఎంఏ ఆకస్మిక తనిఖీ

జోగిపేట, జనవరి2: అందోలు–జోగిపేట నగరపంచాయతీ పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాన్ని రీజియనల్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (ఆర్‌డీఎంఏ) షాహిద్ మసూద్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బల్దియా పరిధిలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ, బిల్లులు చెల్లించడం లేదంటూ పలు వురు లబ్ధిదారులు, కౌన్సిలర్లు ఆర్‌డీఎంఏ కార్యాలయంలో ఫిర్యాదు చేయడంతో మంగళవారం ఆర్‌డీఎంఏ షాహిద్ మసూద్ జోగిపేట బల్దియా కార్యాలయానికి చేరుకుని, రికార్డులను తనిఖీ చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ కింద ఎన్ని మరుగుదొడ్లు మంజూరయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ఇంకా ఎన్ని ఏయే దశల్లో ఉన్నాయన్న విషయాన్ని కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు రికార్డులను తనిఖీ చేశారు. పట్టణంలోని 13, 16 వార్డుల పరిధిలోకి వచ్చే ధోబీ గల్లీకి చేరుకున్న ఆర్‌డీఎంఏ, అక్కడ వివిధ దశల్లో ఉన్న మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలించారు.ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అంబదాస్ రాజేశ్వర్, ఎస్‌బీఎం ప్రత్యేకాధికారి సుజాత, ఏఈ మహేశ్, సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్, సీపీలకు శుభాకాంక్షల వెల్లువ


కలెక్టర్ వెంకట్రామారెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు


కమిషనరేట్ సిబ్బందితో కలిసి కేకును కట్ చేస్తున్న సీపీ శివకుమార్

సిద్దిపేట, జనవరి 2 : నూతన సంవత్సరం ప్రారంభం రోజు సెలవు కావడంతో మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టరుకు, పోలీసు కమిషనరేట్‌లో పోలీసు కమిషర్‌కు వివిధ వర్గాల వారి నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కలెక్టరేట్‌లో మంగళవారం రెవెన్యూ అధికారులు కలెక్టర్ వెంకట్రామారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు ముత్యంరెడ్డి, విజయేందర్ రెడ్డి, శంకర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా ట్రెజరీ అధికారి చంద్రకళ, డీసీఎస్వో వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ వినీల, ఎస్‌డబ్ల్యూవో జరీనాబేగం, ట్రాన్స్‌కో ఎస్ఈ కరుణాకర్, డీఈ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల తహసీల్దార్లు తదితరులు తమ కార్యాలయాల సిబ్బందితో కలిసి వచ్చి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. రెవెన్యూ అధికారుల జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డితో పాటు యూనియన్ నాయకులు కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సమాచార శాఖ సిబ్బంది కమాలొద్దీన్, రామాచారి తదితరులు కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన సంవత్సర వేడుకల కేక్‌ను కట్ చేసి పలువురికి తినిపించారు. రెవెన్యూ అధికారుల అసోసియేషన్ క్యాలెండర్‌ను, డైరీని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రహమాన్, కోశాధికారి రాజేశం, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, నేతలు బిఓపతి, నరేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ రూపొందించిన డైరీని కలెక్టర్ ఆవిష్కరించిన కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్, వివిధ మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు. సిద్ధిపేట కాకతీయ హైస్కూల్ కరస్పాండెంట్ మల్లారెడ్డి (ట్రెస్మా అధ్యక్షుడు) ఆ పాఠశాల విద్యార్థులతో కలిసివచ్చి కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అన్నివర్గాల వారు సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగాలని అన్నారు. అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ విద్యతో ఉన్నతంగా ఎదిగి జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు కీర్తి ప్రతిష్టలు తేవాలని సూచించారు.

కమిషనరేట్ పరిధిలో

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, ఇతరులు మంగళవారం పోలీస్ కమిషనర్ శివకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కమిషనర్ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు.

జిల్లా తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షుడు పరమేశ్వర్, సెక్రటరీ రాజేశం, సిద్దిపేట అర్బన్ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సిద్దిపేట రూరల్ అధ్యక్షుడు అథిఖ్ అహ్మద్, జిల్లా గౌరవ అధ్యక్షుడు సురేందర్, కార్యవర్గ సభ్యులు పోలీస్ కమిషనర్‌కు పుష్ప గుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్టీవో రామేశ్వర్ రెడ్డి కమిషనర్‌కు పుష్ప గుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు, ప్రభాకర్, నర్సింహరెడ్డి, ఏవో ఈశ్వర్, సూపరింటెండెంట్ రామారావు, వెంకటేశం, మొహనప్ప, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భూసేకరణపై ప్రతిరోజు సమీక్షించాలి

కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్



వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వెంకట్రామారెడ్డి తదితరులు

సిద్ధిపేట, జనవరి 02 : ఇరిగేషన్ భూసేకరణ పనుల పురోగతిని ప్రతి రోజు సమీక్షించాలని కలెక్టర్లకు రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఎస్పీ సింగ్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాదు సచివాలయం నుంచి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆన్ గోయింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ, నిధులపై సమీక్షించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం భూసేకరణ చేపడుతున్న క్రమంలో ఏ యాక్టు ప్రకారం చేపడుతున్నారనే విషయాలను ఆయన ఆరా తీశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా రిజ్వార్వాయర్లకు ఖిల్లాగా మారుతున్న తీరు ను సీఎస్‌కు వివరించారు. జిల్లాలో భూసేకరణ ప్రగతిని క్షేత్రస్థాయిలో జరుగుతున్నా పనులు, భూసేకరణ కోసం పబ్లికేషన్స్‌కు సంబంధించిన విషయాలను తెలిపారు. కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్, డీఆర్వో చంద్రశేఖర్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీవోలు ముత్యంరెడ్డి, విజయేందర్ రెడ్డి, శంకర్, ఇరిగేషన్ ఎస్ఈ వేణు, ఇరిగేషన్ ఈఈ ఆనంద్, ఇరిగేషన్ అధికారులు, కలెక్టరేట్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్

జిల్లాను వరించిన మరో పదవి


ఎర్రోల్ల శ్రీనివాస్

సిద్దిపేట, జనవరి 2 : సీఎం కేసీఆర్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేట జిల్లాకు మరో పదవి వరించింది. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం గంగాపూర్‌కు చెందిన టీఆర్ఎస్ నాయకుడు ఎర్రోల్ల శ్రీనివాస్‌ను నియమించారు. ఎర్రోల్ల శ్రీనివాస్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేశారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియ విశ్వ విద్యాలయ విద్యార్థి సంఘాలను ఏకం చేసి ఉద్యమింపజేయడంలో కీలకంగా వ్యవహరించారు. మలి దశ ఉద్యమం ఊపందుకున్న దశలో ఆయన టీఆర్ఎస్‌లో చేరారు. ఆయన సహచరులు బాల్క సుమన్ పెద్దపెల్లి ఎంపీగా గెలుపొందారు. మరో సహచరుడు పిడమర్తి రవిని ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఎర్రోల్ల శ్రీనివాస్‌కు ఒక కీలక పదవి దక్కుతుందని అందరూ భావించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎర్రోల్ల శ్రీనివాస్ సేవలను గుర్తించి మంగళవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వుల ప్రతిపై సంతకం చేశారు.

రేపటి నుంచి అసంక్రమిత వ్యాధుల నియంత్రణ సర్వే

30 ఏళ్లు దాటిన వారికి స్ర్కీనింగ్

ఇంటింటికీ వెళ్లి సర్వే చేయనున్న వైద్య సిబ్బంది

సంగారెడ్డి అర్బన్, జనవరి 2 : సంగారెడ్డి జిల్లాలో 30 ఏళ్లు దాటిన వారిలో క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత వ్యాధుల లక్షణాలు గుర్తించేందుకు ఈ నెల 4 నుంచి ఫిబ్రవరి నెలాఖరు వరకు వైద్య ఆరోగ్య శాఖ సర్వే చేయనుంది. ఎన్‌హెచ్ఎం స్కీమ్‌లో భాగంగా రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికేబుల్ డిసీస్) సర్వే చేయాలని నిర్ణయించింది. జాతీయ క్యాన్సర్ మధుమేహం గుండె సంబంధిత వ్యాధులు పక్షవాత నివారణ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది స్ర్కీనింగ్ చేయనుంది. బ్లడ్ టెస్ట్, బీపీ చెకప్, శరీరంపై పుండ్లు తదితర వాటి పరీక్షలు నిర్వహించి వివరాలు నమోదు చేసి వ్యాధి లక్షణాలు ఉంటే సంబంధిత పీహెచ్‌సీ వైద్యుడి వద్దకు రెఫర్ చేస్తారు. పీహెచ్‌సీ పరిధిలోని సబ్‌సెంటర్ల వారిగా ఈ కార్యక్రమం జరగనుంది. ఈనెల 4వ తేదీన ఈ సర్వేను ప్రారంభించనున్నారు. జిల్లాలో 30 ఏళ్ల వయస్సు కలిగిన వారు 5.16లక్షల మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రతి ఇంటికి వెళ్లి 30 ఏళ్లు దాటిన వారికి స్ర్కీనింగ్ చేస్తారు. సర్వేలో వ్యాధి లక్షణాలు తీవ్రంగా ఉంటే దగ్గరలోని ఏరియా, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స అందిస్తారు. ముఖ్యంగా ఎన్‌సీడీ సర్వేలో నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్, మధుమేహ, గుండె, పక్షవాత పరీక్షలు చేయనున్నారు. వైద్యులు ప్రాథమికంగా వ్యాధి ఉన్నట్లు నిర్ధారిస్తే హైదరాబ్‌లోని ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రిలో చికిత్స అందించనున్నారు. వైద్య ఖర్చులు పూర్తిగా ప్రభుత్వమే భరించనుంది. అంతేకాకుండా వారికి ప్రతి నెల 104 ద్వారా మందులు పంపిణీ చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా రోగుల అవసరాల నిమిత్తం జిల్లాలో 52 మంది స్టాఫ్ నర్సులు, ఆరుగురు కౌన్సెలర్లు, ఆరుగురు ల్యాబ్ టెక్నిషియన్లను నియమించారు. ఎన్‌సీడీ కార్యక్రమానికి కమిటీ చైర్మన్‌గా జిల్లా కలెక్టర్, 7మంది ప్రోగ్రాం ఆఫీసర్లు ఉంటారు. వీరి సమక్షంలో జిల్లాలో ఎన్‌సీడీ సర్వే కార్యక్రమం కొనసాగుతుంది.

ప్రజలు సహకరించాలి

– గాయత్రీదేవి, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో

ఎన్‌సీడీ సర్వేకు ప్రజలందరు సహకరించాలి. ఇది మంచి కార్యక్రమం. క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు, పక్షవాత నివారణ వంటి వ్యాధుల నియంత్రణ కోసం వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి స్ర్కీనింగ్ చేస్తారు. వ్యాధి నిర్ధారణ అయిన వారి కోసం ప్రభుత్వం ఉచితంగా చికిత్స అందించనుంది.

ప్రతిఫలానికి ముహూర్తం 2018

- ఉగాదికి 2వేల డబుల్ ఇళ్ల అందజేత
- గజ్వేల్‌లో కూత పెట్టనున్న రైలు
- వైద్య కళాశాలలో తరగతులు
- అక్టోబర్‌లో ప్రారంభం దిశగా కలెక్టరేట్, కమిషనరేట్ భవనాలు
- జిల్లాను ముద్దాడనున్న గోదారి నీళ్లు
- హరీశ్‌రావు మార్గదర్శనంలో పనులు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట, జనవరి 2: సిద్దిపేట జిల్లా చరిత్రలో 2018వ సంవత్సరం సువర్ణాక్షరాలతో లిఖించబడనుంది. కొత్తగా ఏర్పడిన జిల్లానే అయినప్పటికీ రాష్ట్రంలోని 30 జిల్లాలకు ఆదర్శంగా ఉంది. 15 నెలల వ్యవధిలోనే ఎన్నో రికార్డులు ఈ జిల్లాలో నమోదయ్యాయి. నూతనంగా అడుగుపెట్టిన ఈ ఏడాదిలో జిల్లా కీర్తినినలుదిశలా చాటేలా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందనున్నాయి.

పేదల గూడుకు ఉగాది ముహూర్తం

దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకేచోట 2 వేల డబుల్‌బెడ్‌రూం ఇళ్లను సిద్దిపేటలో నిర్మిస్తున్నారు. అర్హులైన పేదలకు ఉచితంగా వీటిని అందజేసేందుకు వచ్చే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ముహూర్తం నిర్ణయించారు. అదేరోజు ఏకకాలంలో సామూహిక గృహప్రవేశాలుచేసేలా పనులు వేగవంతం చేశారు. ఇప్పటికే ఇళ్ల నిర్మాణం ఆఖరు దశకు చేరింది. ఇక అర్హులను గుర్తించడమే మిగిలి ఉంది. డబుల్ ఇళ్ల రూపంలో సిద్దిపేట అనుబంధ చిరుపట్టణానికి మంత్రి హరీశ్‌రావు శ్రీకారం చుట్టారు.

ఇదే ఏడాదిలో గజ్వేల్‌కు రైలు

మనోహరాబాద్–కొత్తపల్లి రైల్వేలైన్‌కు 2016 ఆగస్టులో ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. 2017లో దీనికి సంబంధించి రూ.300కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి. వాటితో సర్వే పనులు, భూసేకరణ చేపట్టారు. జిల్లాలో దాదాపు 83 కిలోమీటర్ల దూరంలో ఈలైను విస్తరించనుంది. దీనికి సంబంధించిన భూసేకరణ వేగవంతం చేశారు. ప్రస్తుతం మెదక్ జిల్లాలో ఉన్న మనోహరాబాద్ నుంచి గజ్వేల్ పట్టణానికి రైల్వేలైను పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాదిలో గజ్వేల్‌కు రైలును తెచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చకచకా నడుస్తున్నాయి. 2019లో సిద్దిపేటకు రైలు సౌకర్యం కలగనుంది.

ఎంబీబీఎస్ చదువులకు నిలయంగా

సిద్దిపేటలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఈ ఏడాది నుంచే తరగతులు ప్రారంభమయ్యాయి. గతేడాది అక్టోబర్ 1న ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కళాశాలకు శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి పనులు ఊపందుకున్నాయి. కాగా ప్రస్తుతం ఇంటర్ చదువుతున్న విద్యార్థులు ఎంసెట్, నీట్ పరీక్షలు రాసి కౌన్సిలింగ్ ద్వారా ఈ కళాశాలలో అడ్మిషన్లు పొందనున్నారు. రానున్న జూన్ నుంచి 150 మంది వైద్య విద్యార్థులు సిద్దిపేట గడప తొక్కి ఎంబీబీఎస్ విద్యను అభ్యసించనున్నారు. కాగా వైద్య కళాశాలకు సంబంధించిన 300 పడకల ఆస్పత్రిని అధునాతనంగా నిర్మించారు. సేవలు కూడా ఆరంభమయ్యాయి.

సమీకృత కలెక్టరేట్, కమిషనరేట్

మూడు దశాబ్దాల నుంచి ఎదురుచూసినందుకు 2016లో సిద్దిపేట కొత్త జిల్లాగా ఏర్పడింది. సీఎం కేసీఆర్ స్వయంగా ఈ జిల్లాను ప్రారంభించారు. ఇక సమీకృత కలెక్టరేట్, పోలీస్ కమిషనరేట్‌లను కొండపాక మండలం దుద్దెడ వద్ద నిర్మించేందుకు 2017అక్టోబర్ 11న శంకుస్థాపన చేశారు. పనులు వేగంగా జరుగుతున్నాయి. 2018 అక్టోబర్ 11న మళ్లీ వీటిని ప్రారంభిస్తానని కేసీఆర్ ప్రకటించారు.ఆ దిశగా రెండు ప్రధాన నిర్మాణాలు ఇదే ఏడాదిలో అందుబాటులోకి రానున్నాయి.



గజ్వేల్ శివారులో నిర్మించిన రైల్వేలైను బ్రిడ్జి

జిల్లాను ముద్దాడనున్న గోదారి

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా జిల్లాలో దాదాపు 3 లక్షల ఎకరాలు సస్యశ్యామలం కానున్నాయి. దీన కోసం అనంతగిరి రిజర్వాయర్, రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌ను నిర్మించతలపెట్టారు. ఈ రిజర్వాయర్లు, కాలువలు, సొరంగాల కోసం దాదాపు భూసేకరణ కూడా పూర్తి కావచ్చింది. అనంతగిరి, రంగనాయకసాగర్ పనులు జరుగుతున్నాయి. మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌ల నిర్మాణ పనులను ఇదే ఏడాది చేపట్టనున్నారు. అనంతగిరి, రంగనాయకసాగర్ రిజర్వాయర్లలోకి గోదావరి నీళ్లను తరలించే మహత్తరమైన ఘట్టం ఇంకెన్నిరోజులో లేదు.

ఆ అంశాల్లో వందశాతం పూర్తి

వందశాతం మరుగుదొడ్లు ఉన్న జిల్లాగా సిద్దిపేట ఇప్పటికే రికార్డుల్లో చేరింది. అంతేగాకుండా ప్రతి గ్రామంలో శ్మశానవాటిక(వైకుంఠధామాలు), డంపింగ్ యార్డులు కూడా ఉండాలని ఇటీవల నిర్ణయించి ఆ దిశగా చర్యలు చేపట్టారు. రహదారుల పక్కన నాటిన సుమారు 4 లక్షల మొక్కలను సంరక్షించేందుకు ఇదే ఏడాది అనువైన సమయం. వీటితోపాటు పొగ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఇంట్లో గ్యాస్ కనెక్షన్లు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. ఇంటింటా మంచినీరు అందించే మిషన్ భగీరథను వందశాతం పూర్తి చేయడానికి టార్గెట్ విధించారు. వీటితో పాటు సిద్దిపేటలోని సమీకృత వెజ్, నాన్‌వెజ్, ఫ్రూట్స్ మార్కెట్, మాడల్ రైతు బజార్, గజ్వేల్‌లోని ఎడ్యుకేషనల్ హబ్‌లకు ఇదే ఏడాది ప్రారంభ ముహూర్తాన్ని నిర్ణయించారు.



కలెక్టర్ వెంకట్రామారెడ్డితో చర్చిస్తున్న సీఎం కేసీఆర్ (ఫైల్)

గతేడాది స్ఫూర్తితో శ్రమిస్తాం

– తన్నీరు హరీశ్‌రావు, మంత్రి



కొత్త జిల్లాగా ఏర్పడిన తర్వాత ఆ హోదాకు తగినట్లుగా పట్టుదలతో పనిచేశాం. కలెక్టర్‌తోపాటుఅధికారులు, ఉద్యోగులు, ప్రజల సహకారంతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచాం. జిల్లావ్యాప్తంగా ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. గతంలో జరిగిన పనుల స్ఫూర్తితో గత అనుభవాలకు మరింత పనితనాన్ని జోడించి ఈఏడాదిలో జిల్లాను ముందుకు తీసుకెళ్తాం. సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అన్ని రంగాల్లో సిద్దిపేట జిల్లాను నెంబర్‌వన్‌గా నిలుపుతాం.



తుదిదశకు చేరిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు



పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

క్రీడలకు అధిక ప్రాధాన్యం

- ఎమ్మెల్యే 'రసమయి'

బెజ్జంకి, జనవరి 2: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగాలకు, క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సాంస్కృతి సారథి చైర్మన్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండల కేంద్రంలో జిల్లా స్థాయిక్రికెట్ టోర్నమెంట్ ప్రారంభానికి ఆయన హజరై పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలో క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. క్రీడా పోటీలను న్యాయబద్ధం గా నిర్వహించాలని సూచించారు. కల్లెపల్లి గ్రామ ఉపసర్పంచ్ పరుస సంతోష్ రూ.5 వేలను గ్రామ క్రీడాకారులకు అందించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు ఎంపీపీ దామోదర్, మార్కెట్ కమిటీ చైర్మన్ దేవ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ రావుల నర్సయ్య, మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ సంపత్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణ్, జల్ల ప్రభాకర్, శ్రీపతి, శ్రీనివాస్, నాయకులు సత్యనారాయణరెడ్డి, అజిజ్, టోర్నమెంట్ నిర్వహకులు, క్రీడాకారులు నాయకులు పాల్గొన్నారు.

ఆపన్నులకు సీఎంఆర్ఎఫ్ అండ

- టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 2: ఆపన్నులకు సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని టీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్‌లో ఉప సభాపతి క్యాంపు కార్యాలయంలో రూ.5.39లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను 26మందికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. వైద్య చికిత్సలు చేయించుకున్న వారు సంబంధిత బిల్లులను స్థానిక ఉపసభాపతి క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ లావణ్యారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అశోక్, సర్పంచ్ సాంబ శివరావు, లింగారెడ్డి, జయరాంరెడ్డి, సాయిలు, నర్సింలు పాల్గొన్నారు.

ప్రారంభానికి సిద్ధంగా

పోలీసు కమాండ్ కంట్రోల్ రూం

- రూ.3కోట్ల వ్యయంతో 14 వేల చదరపు అడుగుల్లో నిర్మాణం

సిద్దిపేట, జనవరి 2 : సిద్దిపేట సమీపంలోని పొన్నాల గ్రామ శివారులోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో అధునాతన హంగులతో పోలీసు కమాండ్ కంట్రోల్ రూం కార్యాలయం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నది. రూ.3కోట్ల వ్యయంతో 14వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం పూర్తయింది. ప్రారంభోత్సవ అనంతరం పోలీసు కమిషనరేట్ కార్యాలయం ఈ భవనంలోకి మారనున్నది.

మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఇందూరు ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో సుమారు 6.30 ఎకరాల స్థలాన్ని పోలీసు కమాండ్ కంట్రోల్ కార్యాలయం కోసం కేటాయింపజేశారు. భవన నిర్మాణం కోసం రూ.3 కోట్లు మంజూరవడంతో పనులు చకాచకా పూర్తయ్యాయి. నూతన భవనంలో కాన్ఫరెన్స్ హాల్, మరో మూడు హాళ్లు, ఆరు గదులు, క్యాంటిన్, ఇద్దరు అదనపు సీపీ గదులు, ఎస్‌బీ ఇంటలీజెన్స్, ఐటీ కోర్ టీం, కమిషనర్ క్రైం కంట్రోల్ బ్యూరో, డిజిటల్ రూమ్స్, సెంట్రీ గది మొదలైనవని ఈ భవనంలో సమకూర్చనున్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రం ప్రారంభమైన రోజే కలెక్టరేట్, సీపీ కార్యాలయాలు ఏర్పాటయ్యాయి. అంతవరకు మోడల్ పోలీస్‌స్టేషన్‌గా నిర్మించిన వన్ టౌన్ పోలీసుస్టేషన్‌లో కొన్ని మార్పులు చేయించి పోలీసు కమిషనరేట్‌గా తీర్చిదిద్దారు.



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పోలీసు కమాండ్ కంట్రోల్ కార్యాలయం

ప్రస్తుతం పట్టణంలో ఉన్న పోలీసు కమిషనరేట్ కార్యాలయం ఇక్కడికి మారితే ఆ భవనంలో వన్ టౌన్ పోలీసుస్టేషన్ తిరిగి ఏర్పాటు కానున్నది. ఇపుడు వన్ టౌన్ పోలీసు స్టేషన్ ఉన్న భవనంలో ఏసీపీ ఆఫీసు ఏర్పాటు చేయనున్నాదని సమాచారం. సిద్దిపేటలో పోలీసు కమిషరేట్ కార్యాలయం ఏర్పాటైన తర్వాత అనేక అధునాతన హంగులను, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సమకూర్చుకున్నారు. జిల్లాలో సుమారు 800 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కమిషనరేట్ కార్యాలయంతో అనుసంధానం చేశారు. కమిషరేట్ కార్యాలయ భవన నిర్మాణం పూర్తయినందున హరీశ్‌రావు గ్రీన్ సిగ్నల్ ఇవ్వగానే ప్రారంభిస్తారని సమాచారం.

ఆకునూరు ఉప ఎన్నికకు ముగిసిన నామినేషన్ల గడువు

- చివరిరోజు ఐదు నామినేషన్లు దాఖలు
- మొత్తం దాఖలైన నామినేషన్లు 9
- నేడు పరిశీలన, 6న ఉపసంహరణ




తమ పార్టీ నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేస్తున్న బీజేపీ అభ్యర్థి అవ్వల శ్రీనివాస్, టీడీపీ అభ్యర్థి బోయిని హరికృష్ణ

చేర్యాల, జనవరి 2: చేర్యాల మండలం ఆకునూరు ఎంపీటీసీ–1 ఉపఎన్నిక నిర్వహణకు సంబంధించి నామినేషన్ల గడువు ముగిసింది. మొత్తం 9 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు తెలిపారు. చివరి రోజైన మంగళవారం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. బీజేపీ నుంచి అవ్వాల శ్రీనివాస్, టీడీపీ నుంచి బోయిని హరికృష్ణ, కోయినేని నర్సింహులు, సీపీఐ నుంచి కంతుల రాజు, సీపీఎం నుంచి స్వర్గం శ్రీకాంత్ తమ పార్టీ నాయకులతో కలిసి నామినేషన్లు వేశారు. కాగా, కాంగ్రెస్ పార్టీ నుంచి తాటికొండ వేణుగోపాల్, సుంకరి శ్రీధర్, టీఆర్ఎస్ నుంచి శిగుల్ల నర్సమ్మ, ఆమె తనయుడు రాజు నామినేషన్లు దాఖలు చేసిన విషయం విదితమే. ఈ క్రమంలో బుధవారం నామినేషన్లను పరిశీలన, 6న ఉపసంహరణ చేపడతారు. ఇదిలా ఉండగా శిగుల్ల బాలమల్లు మృతితో ఇక్కడి ఎంపీటీసీ స్థానం ఖాళీ ఏర్పడిన నేపథ్యంలో సానుభూతిగా ఏకగ్రీవం చేయాలని టీఆర్ఎస్ ప్రయత్నిస్తుండగా, ఇతర పార్టీల నాయకులు నామినేషన్లు దాఖలు చేశారు. కాగా.. నామినేషన్ల ఉపసంహరణకు మరో మూడురోజులు ఉండటంతో బుజ్జగింపుల పర్వం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. అన్ని పార్టీల నాయకులు గెలుపుపై అభ్యర్థులు ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి

- మాలమహానాడు జిల్లా నేత సత్యనారాయణ డిమాండ్
- చేర్యాల, కొమురవెల్లిలో దిష్టిబొమ్మల దహనం




చేర్యాల, కొమురవెల్లిలో దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాలమహానాడు, కేవీపీఎస్ నాయకులు

చేర్యాల టౌన్, జనవరి 2: కొండపాక మండలం వెలికట్టే గ్రామానికి చెందిన దళిత యువకులపై దాడి చేయించిన మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తెలంగాణ మాలమహానాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాలలో తెలంగాణ మాలమహానాడు ఆధ్వర్యంలో దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా వ్యవహరించాల్సిన దేవేందర్‌రెడ్డి దాడి చేయించడం హేయనీయమన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే ఆయనపై కేసు నమోదు చేయాలని సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు చేర్యాల పట్టణ అధ్యక్షుడు కమలపురం కిష్టయ్య, నాయకులు పీ.అయిలయ్య, బీ.అయిలయ్య, కిషన్, శ్రీరాం వెంకటేశ్, ఎం.కనకయ్య, బీ.శ్రీనివాస్, ఎం.నర్సింహ పాల్గొన్నారు.

కొమురవెల్లిలో

చేర్యాల, జనవరి 2: దళిత యువకులపై దాడి చేయడం తగదంటూ కొమురవెల్లి మండల కేంద్రంలో మంగళవారం కులవివక్ష పోరాట సమితి ఆధ్వర్యంలో మెదక్ డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయనపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లేనియెడల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. దళితులపై దాడులు జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం సబబుకాదన్నారు. కార్యక్రమంలో నాయకులు సనాది భాస్కర్, దాసరి ఈశ్వర్, తాడూరి రవీందర్, రమేశ్, మహేందర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

'దేవేందర్‌రెడ్డిని అరెస్టు చేయాలి'

దళిత యువకులపై దాడి చేయించిన చిట్టి దేవేందర్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ చేర్యాల మండల ఇన్‌చార్జి లింగంపల్లి శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి బుంజూరు విజయ్, మండలాధ్యక్షుడు దర్శనం వెంకన్న, నాయకులు గడిపె బాలనర్సయ్య, యాదగిరి, కొక్కొండ రవీందర్, సనవాల ప్రసాద్ తదితరులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఘనంగా 'కొమ్మూరి' జన్మదిన వేడుకలు

చేర్యాల, జనవరి 2: మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం చేర్యాలలో కొమ్మూరి యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మనోచేతన మానసిక వికలాంగులకు పాలు, పండ్లు పంపిణీ చేసి, భోజనం ఏర్పాటు చేయించారు. అనంతరం చిన్నారుల మధ్య కేక్‌ను కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకుగారి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి చేర్యాల అభివృద్ధికి పాటుపడుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అనూరాధ, పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్, ఓబీసీమోర్చా జిల్లా అధ్యక్షుడు భిక్షపతి, నాయకులు శివయ్య, భిక్షపతి, సంజీవరెడ్డి, పెంటయ్య, మల్లేశం, విజయలక్ష్మి, కొమ్మూరి యువసేన అధ్యక్షుడు సంతోశ్‌రెడ్డి, సాయి, ప్రణయ్, తాహెర్, శ్రీనివాస్, సల్మాన్ పాల్గొన్నారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర దర్జీల సంఘం రాష్ట్ర నాయకుడు బత్తుల కరణ్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి వేడుకలు జరిపారు. హైదరాబాద్‌లో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కలిసిన వారు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.




కేక్‌ను కట్‌చేస్తున్న బీజేపీ నాయకులు, దివ్యాంగులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

చేర్యాల, జనవరి 2: మండలంలోని కడవేరుగు జడ్పీఎస్ఎస్ 1996–97 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సమ్మేళనం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు కాపర్తి రాజేశం, గుజ్జుల చంద్రమౌళి, రాఘవరెడ్డి, పుష్ప తదితరులను శాలువా, పూలమాలతో సత్కరించారు. అనంతరం ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు.



సమ్మేళనంలో గురువులతో పూర్వవిద్యార్థులు

'ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి'

దుబ్బాక, జనవరి 2: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశవర్కర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం దుబ్బాక మండలం తిమ్మాపూర్ పీహెచ్‌సీలో ఈ నెల 17 నుంచి దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆశవర్కర్లు సమ్మెలో పాల్గొంటారని సమ్మె నోటీస్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించాలన్నారు. ఆశాలకు రూ.18 వేల వేతనాన్ని చెల్లించడంతో పాటు పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న పారితోషికాన్ని వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు భారతి, లక్ష్మి, మంజుల, శారద, లత, శోభ, భాగ్యలక్ష్మి తదితరులున్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో యాదవరెడ్డి

తొగుట, జనవరి 2: మండల వనరుల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఎంఈవో యాదవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రాంరెడ్డి, రాంచంద్రారెడ్డి, నాయకులు లక్ష్మారెడ్డి, పద్మ, జైపాల్‌రెడ్డి, రమేశ్, మల్లారెడ్డి, వాసుదేవరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో రాములు

చేర్యాల, జనవరి 2: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2018 క్యాలెండర్, డైరీని మంగళవారం చేర్యాల ఎంఈవో జి.రాములు ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు కోమాండ్ల రాంరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఆయన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. యూనియన్ జిల్లా నాయకుడు పిల్లిచంద్రం, మండల నాయకులు వై.హరీశ్, ఎం.భాస్కర్, పి.స్వరూపరాణి, వెంకటరమణ, సదానందం, పి.శోభారాణి, ఎం.బాపురెడ్డి, మంజుల, సురేందర్‌రెడ్డి, శ్రీకాంత్, రవికిరణ్, శ్రీలత, అశోక్ పాల్గొన్నారు.

భూంపల్లి ఎస్ఐని సన్మానించిన టీఆర్ఎస్వీ నాయకులు

మిరుదొడ్డి, జనవరి 2: మిరుదొడ్డి మండలం భూంపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీనివాస్ సీఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి పాపని సురేశ్‌గౌడ్, టీఆర్ఎస్వీ నాయకులు భానుప్రసాద్ సన్మానించారు.



ఎస్ఐ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న టీఆర్ఎస్వీ నాయకులు

పేదలకు అందుబాటులో న్యాయసేవలు

- ఆరవ అదనపు న్యాయమూర్తి ప్రతిమ
- సిద్దిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

సిద్దిపేట అర్బన్, జనవరి 2: నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, పేద ప్రజలకు న్యాయసేవలు అందుబాటులో ఉండాలని ఆరవ అదనపు న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం సిద్దిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని, పేద ప్రజలకు న్యాయసేవలు అందుబాటులోకి తెచ్చి, వారికి తగు న్యాయం జరిగేలా న్యాయవాదులు బాధ్యత తీసుకోవాలన్నారు.


కేక్‌ను కట్ చేస్తున్న అదనపు న్యాయమూర్తి ప్రతిమ

అనంతరం సీనియర్ సివిల్ జడ్జి సరిత, జూనియర్ సివిల్ జడ్జి సంపత్ మాట్లాడారు. సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాసల వెంకటలింగం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాదులు వెంకటేశ్వర్లు, ఆత్మారాములు, జనార్దన్‌రెడ్డి, శ్రీకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, కనకయ్య, శ్రీశైలం, శివచరణ్, తుమ్మనపల్లి శ్రీను, రాజేష్, తాటికొండ రమేష్, రాము, రామకృష్ణ, మల్లేశం, అరుణ, రాజ్యాలక్ష్మి, అనిత, ప్రణీత పాల్గొన్నారు.

సిద్దిపేట పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

- మునిసిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు


కోమటి చెరువు కట్టపై పనులను పరిశీలిస్తున్న రాజనర్సు

సిద్దిపేట మున్సిపాలిటీ, జనవరి 2: ప్రజలు చెత్తను ఆరుబయట వేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలని మునిసిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు అన్నారు. మంగళవారం కోమటిచెరువు వద్ద జరుగుతున్న పనులను కమిషనర్ పీ.శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడికి వచ్చిన సందర్శకులకు స్వచ్ఛ సర్వేక్షన్‌పై అవగాహన కల్పించారు. తడి, పొడి చెత్తను వేర్వేరుగా మునిసిపల్ వాహనాలకు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ బాల్‌రాజ్, మునిసిపల్ డీఈ లక్ష్మణ్, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'బీసీ హాస్టళ్లకు పక్కా భవనాలను నిర్మించాలి'


వినతిపత్రాన్నిస్తున్న నాయకులు

సిద్దిపేట మున్సిపాలిటీ, జనవరి 2: జిల్లా కేంద్రంలోని పలు బీసీ హాస్టళ్లకు పక్కా భవనాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, వాటికి పక్కా భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని ఏబీవీపీ నగర కార్యదర్శి అటగారి గిరీశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అన్ని సౌకర్యాలతో సంక్షేమ హాస్టళ్లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు గుండం పవన్, భరత్, అమ్రేశ్, రాకేశ్, పవన్‌కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావుపేటలో నేడు ఉచిత వైద్య శిబిరం

సిద్దిపేట రూరల్, జనవరి 2: సిద్దిపేట మండలం నారాయణరావుపేటలో హైదరాబాద్‌కు చెందిన మ్యాక్సుక్యూర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి ప్రతినిధి రాజేశ్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

కలెక్టర్‌కు న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపిన వీఆర్వోల సంఘం

సిద్దిపేట టౌన్, జనవరి 2: జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డికి వీఆర్వోల సంఘం ప్రతినిధులు మంగళవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రవీందర్, కార్యదర్శి నరసింహారెడ్డి, ట్రెజరర్ లింగం, ప్రతినిధులు కనకయ్య, మల్లేశం, రాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.


శుభాకాంక్షలు తెలిపిన సంఘం ప్రతినిధులు

బూర విజయకు సంక్షేమ అధికారుల శుభాకాంక్షలు

సిద్దిపేట, జనవరి 2: సిద్దిపేట, జనగామ జిల్లాల మహిళా శిశు రీజినల్ ఆర్గనైజర్ బూర విజయకు మంగళవారం జిల్లా సంక్షేమ అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వారిలో జిల్లా సంక్షేమ అధికారి జరీనాబేగం, జిల్లా బాలల సంరక్షణ అధికారి భాస్కర్, ఐసీడీఎస్ సూపరింటెండెంట్ జహీర్, సిబ్బంది ఉన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న అధికారులు

జేసీకి పెట్రోల్ పంపు యాజమాన్యం శుభాకాంక్షలు

సిద్దిపేట టౌన్, జనవరి 2: జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్, డీఎస్వో వెంకటేశ్వర్లును మంగళవారం పెట్రోల్ బంకు యాజమాన్య ప్రతినిధులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెట్రోల్ పంపు యాజమాన్యం ప్రతినిధులు మంతెన రాజేందర్, రమేష్, కరుణాకర్, రమాకాంత్ ఉన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న బంక్ ప్రతినిధులు

'పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి'

నంగునూరు, జనవరి 2: గ్రామాల్లో చేపడుతున్న పశువైద్య కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. గతంలో రైతులు పశువులను ఆస్పత్రులకు తీసుకొచ్చేవారని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయ్యాక పశువులున్న చోటుకే వెళ్లి ఉచిత వైద్యం అందిస్తామన్నారు. ఈ శిబిరంలో 732 పశువులకు చికిత్స చేశామని ఆయన చెప్పారు. అందులో 263 ఆవులు. 369 బర్రెలకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెదురు గిరిజ తిరుపతి, పశువైద్య సిబ్బంది శివశంకర్, బాలరాజు, యాదగిరి, తిరుపతి పాల్గొన్నారు.


పశువుకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లుపై వైద్యుల నిరసన

సిద్దిపేట, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం మంగళవారం పార్లమెంటులో నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ) బిల్లును ప్రవేశపెట్టడాన్ని వ్యతిరేకిస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని వైద్యులు అంబేద్కర్ సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, కలెక్టర్ వెంకట్రామారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్లు శ్రీనివాస్, బీమేశ్‌లు మాట్లాడుతూ ఎన్ఎంసీ బిల్లును ప్రవేశ పెట్టడం సరికాదన్నారు. దీనివల్ల వైద్యులతో పాటు ప్రజలు కూడా నష్టపోతారని, దానిని వెంటన ఉపసంహరించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు రాంచందర్‌రావు, చంద్రారెడ్డి, డీఎన్.స్వామి, రామ్మోహన్, రవికాంత్, తిరుమల్‌రెడ్డి, ఫణీందర్‌రెడ్డి, గణేశ్, సతీష్, గాయత్రి, రమాదేవి, భాస్కర్‌రావు, శివరామాచారి, వివి.రావు తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు వినతిపత్రాన్నిస్తున్న వైద్యులు

దళితులపై దాడులను అరికట్టాలి

- టీడీపీ పట్టణాధ్యక్షుడు శ్రీనివాస్

సిద్దిపేట అర్బన్, జనవరి 2: దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానన్న మాట తప్పడమే కాకుండా టీఆర్ఎస్ పాలనలో దళితులపై దాడులు పెరిగిపోయాయని టీడీపీ పట్టణ అధ్యక్షుడు దరిపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజనులకు బతుకు లేకుండా దొరల పాలన సాగిస్తున్నారన్నారు. మొన్నటికి మొన్న దళిత కుటుంబాన్ని రోడ్డుకు ఈడ్చి, అవమానించి దాడి చేసినవారిపై చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. అధికార జులుంతో ఏమైనా చేయొచ్చనుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. యూనివర్సిటీల్లో మొదలైన దాడులు నేడు గ్రామాల వరకు చేరాయన్నారు. కేసీఆర్ దళితులపై కపట ప్రేమను కట్టిపెట్టి, వారికి రక్షణ కల్పించాలన్నారు. లేనిచో దళిత బహుజనలను కలుపుకొని పోరాటం చేస్తామని శ్రీనివాస్ అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మల్లేశం, దేవరాజ్, నాయకులు హరికిషన్, ఉమేష్, నాగరాజు, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

సిద్దిపేట రూరల్, జనవరి 2: ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తేనే పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని జిల్లా విద్యాధికారి విజయలక్ష్మి సూచించారు. మంగళవారం జిల్లా కార్యాలయంలో టీటీఎఫ్ క్యాలెండర్‌ను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రామచంద్రం, జిల్లా అధ్యక్షుడు కె.రామస్వామి, ప్రధాన కార్యదర్శి బి.రాజు, నాయకులు కనకయ్య, అజీజ్, లక్ష్మయ్య, రవీందర్, బిక్షపతి, రాజయ్య, మహబూబ్, రవి, లక్ష్మి,సత్యనారాయణ, యాదయ్య, భూమయ్య, ఎల్లం, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈవో, టీటీఎఫ్ నాయకులు

'అందరి సహకారంతో ఖానాపూర్ అభివృద్ధి'

నంగునూరు, జనవరి 2: అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని ఖానాపూర్ సర్పంచ్ మరియమ్మ అన్నారు. మంగళవారం గ్రామసభలో ఆమె మాట్లాడారు. గ్రామంలో సీసీరోడ్లు, మురుగుకాల్వలు, పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టామన్నారు. ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల నిర్మాణంలో గ్రామం ముందంజలో ఉందన్నారు. మంత్రి హరీశ్‌రావు సహకారంతో విడతల వారీగా అభివృద్ధికి కృషి చేస్తామని మరియమ్మ పేర్కొన్నారు.

హుస్నాబాద్

• హుస్నాబాద్ • హుస్నాబాద్ రూరల్ • హుస్నాబాద్ టౌన్ • అక్కన్నపేట • కోహెడ • బెజ్జంకి • మద్దూరు

టీఆర్‌ఎస్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

మద్దూరు జనవరి 2 : రైతు సంక్షేమానికి నిరంతరం పాటు పడుతూ దేశంలో ఏ ప్రభుత్వం అందించని 24 గంటల విద్యుత్‌ను రైతాంగానికి అందించిన ఘనత సీఎం కేసీఆరేకే దక్కుతుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని లద్నూరు, బెక్కల్, మద్దూరులో స్మశాన వాటిక పనులతో పాటు , బెక్కల్‌లో దుర్గా మాత దేవాలయం, వంగపల్లిలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. మద్దూరులో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఆర్ పంక్షన్‌హాల్‌లో ఎంపీపీ మంద మాధవియాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు రాష్ట్రాభివృద్ధిని విస్మరించాయని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో లేని అభివృద్ధి పనులను కూడా సీఎం కేసీఆర్ చేపట్టి ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచాడని కొనియాడారు. మిషన్‌కాకతీయ, మిషన్‌భగీరథ, చెరువు మట్టి తరలింపు, గోదావరి, కృష్ణా నది నీళ్లు 102 గ్రామాల్లోని చెరువుల్లోకి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సారథ్యంలో నింపేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్‌తో ఆదుకుంటున్నట్లు తెలిపారు. లద్నూరు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి గోదావరి నీటితో నింపేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. రైతాంగానికి 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్న క్రమంలో రైతులు ఆటోమేటిక్ స్టార్టర్లు వెంటనే తొలగించాలన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవనోపాధికి ముఖ్యమంత్రి కేసీఆర్ పాటుపడుతున్నరని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులకు డబుల్ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి అందించేదుకు చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా 41మంది ఆడబిడ్డలకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈకార్యక్రమంలో కొమురవెల్లి ఆలయ కమిటీ చైర్మన్ బద్దిపడిగె కృష్ణారెడ్డి, ఎంపీపీ మంద మాధవియాదగిరి, జడ్పీటీసీ నాచగోని పద్మ, వైస్‌ఎంపీపీ చల్లా లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచులు పుట్ట రజితవెంకటేశ్ మణారెడ్డి, మాడిశెట్టి శోభారామాంజనేయులు, గుండె వెంకటమ్మ, ఉసర్పంచ్ నీల బాలకృష్ణ, ఆర్టీఏ సంతోష్, విఠోల్వల శ్రీనివాస్, సిద్దయ్య, నాయకులు పాల్గొన్నారు.


వంగపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

టీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి సారథ్యంలో మంగళవారం కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు బండి చంద్రయ్య ఆధ్వర్యంలో నాయకులు నల్ల బాల్‌రెడ్డి, చిల్వూరి భూపతి రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడవెల్లి చంద్రారెడ్డి, బంటు వెంకటయ్యతో పాటు 200 మంది, టీడీపీ, బీజేపీ పార్టీల నుంచి పలువురు టీఆర్‌ఎస్ పార్టీలో చేశారు.


కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ నాయకులకు పార్టీ కండువాను కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే పరామర్శ

బెజ్జంకి, జనవరి 2: టీఆర్‌ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు గిరిమల్ల సుగుణ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కల్లెపల్లిలో వారికుటుంబ సభ్యులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మంగళవారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఇందులో జడ్పీటీసీ తన్నీరు శరత్‌రావు, ఎంపీపీ దామోదర్, ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మణ్, ఉపసర్పంచ్ సంతోష్, మండలాధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఒంటెల సంపత్‌రెడ్డి, గ్రామాధ్యక్షుడు కొండాల్‌రెడ్డి, రాజయ్య తదితరులున్నారు.

క్రీడాకారులకు నగదు అందజేత

బెజ్జంకి, జనవరి 2: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన యువకులకు ఎస్ఐ అభిలాష్ పోలీస్ స్టేషన్‌లో క్రీడా సామగ్రి కోసం రూ.5వేల నగదును అందించారు. యువకులు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మల్లేశం, యువకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ


మృతుల కుటుంబాలను పరామర్శిస్తున్న ప్రవీణ్‌రెడ్డి

కోహెడ, జనవరి 2: మండలంలోని తీగలకుంటపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రేవోజు రాజమౌళి, పరివేద గ్రామానికి చెందిన అంది స్వామి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, మాజీ రాష్ట్ర మార్కుఫెడ్ చైర్మన్ బొమ్మ శ్రీరాం చక్రవర్తి మంగళవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కర్ర రవీందర్, సర్పంచ్ భీంరెడ్డి మల్లారెడ్డి, యువజన మండలాధ్యక్షుడు ఆవుల చిన్న మహేందర్, వెంకటేశ్వర్లు, నర్సింహరెడ్డి, దుర్గారెడ్డి తదితరులున్నారు.

ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రమేష్

అక్కన్నపేట, జనవరి2: తెలంగాణ ప్రజా ఆరోగ్య పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన గద్దల రమేష్‌ను ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సంపత్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజలు రసాయన పదార్థాలు, కాలుష్యం, మద్యపానం, గుట్కా, డ్రగ్సు కల్తీ ఆహరంతో అనారోగ్యాల బారిన పడుతున్నారన్నారు. జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు తిప్పారపు సంపత్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

'అయుత ధర్మదీక్షను విజయవంతం చేయండి'


వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీఎస్ ఉద్యోగ సంఘాల నాయకులు

హుస్నాబాద్, జనవరి 2: సీపీఎస్ విధానం రద్దు చేయాలని ఈనెల 7వ తేదీన గజ్వేల్‌లో నిర్వహిస్తున్న అయుత ధర్మదీక్షను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ లెక్కల వీరేశం కోరారు. మంగళవారం హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట అయుత ధర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు అని, పాత పెన్షన్ విధానం సాధించే వరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీపీఎస్ విధానం లోపభూయిష్టంగా ఉండటం వల్ల ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. అయుత ధర్మదీక్షను 10వేల మంది ఉద్యోగులతో చేపడుతున్నామని, సీపీఎస్ ఉద్యమంలో ఇది మైలురాయిగా నిలిచిపోతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంఘరాష్ట్ర ఉపాధ్యక్షుడు జె.బుచ్చన్న, మండలాధ్యక్షుడు బి.రాజు, వేల్పులస్వామి, ఎస్.మహేష్, విష్ణు, నక్క శ్రీనివాస్ తదితరులున్నారు.

పట్టణంలో

హుస్నాబాద్‌రూరల్, జనవరి 2 : సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న టీఎస్‌సీపీఎస్ఈయూ ఆధ్వర్యంలో చేపట్టిన అయుత ధర్మదీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వలో గజ్వేల్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి, ఉద్యోగ సంఘాల నాయకులు కూరపాటి నాగరాజు, ఎండీ ఖయ్యూం, పున్నం చందర్, పాల్గొన్నారు.

కోహెడ మండలంలో

కోహెడ, జనవరి 2: మండలంలోని నాగసముద్రాల మోడల్‌స్కూల్లో టీపీఎస్ ఉద్యోగులు ఈనెల 7వ తేదీన గజ్వేల్‌లో చేపట్టే అయుత దర్మదీక్ష వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించారు. టీఎస్‌సీపీఎస్ ఈయూ రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ లెంకల వీరేశం, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు బుచ్చన్న నేతృత్వంలో ఈపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇందులో హుస్నాబాద్ డివిజన్ అధ్యక్షుడు బాబు, ప్రధాన కార్యదర్శి విష్ణు, పాఠశాల ఇన్‌చార్జి నరేందర్‌రెడ్డి, రాగుల రవి, శ్రీనివాస్, మహిళా ఉపాధ్యాయులున్నారు.

'ప్రభుత్వ పాఠశాల్లోనే మెరుగైన విద్య'


కోహెడ ఎమ్మార్సీ ఎదుట పీఆర్టీయూ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నేతలు

కోహెడ, జనవరి 2: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య లభిస్తుందని ఎంఈవో సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం కోహెడ మండల వనరులకేంద్రంలో పీఆర్టీయూ సంఘం క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. సీపీఎస్ ఉద్యోగులు అయుత ధర్మదీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు పీఆర్టీయూ మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.నారాయణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు రాములు, కె.అరుణ, డి.సుధాకర్‌రెడ్డి, జాలిగం బాబు, వి.రవీందర్, కనుకయ్య, భాగ్య, కిరణ్‌రెడ్డి, రాజిరెడ్డి తదితరులున్నారు.

సిద్దేశ్వర ఆలయంలో ఆరుద్ర నక్షత్ర పూజలు

హుస్నాబాద్, జనవరి 2 : పట్టణంలోని సిద్దేశ్వర ఆలయంలో మంగళవారం ఆరుద్ర నక్షత్ర పూజలు నిర్వహించారు. ఆరుద్ర నక్షత్ర పూజల సందర్భంగా గణపతి పూజ, మహన్యాసపూర్వక శతరుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆలయంలో సంవత్సరం ఆరుద్ర నక్షత్ర పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మర్యాల రాజిరెడ్డి, బీజేపీ నాయకులు కొత్తపల్లి అశోక్, సత్యనారాయణ, వేముల దేవేందర్‌రెడ్డి, పురోహితులు లక్ష్మణశర్మ తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అధ్వానంగా వైకుంఠధామాల నిర్మాణాలు

అధికారులతో కాంట్రాక్టర్లు కుమ్మక్కు

వర్గల్, జనవరి 2 : ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు ఉండాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రతి గ్రామానికి నిధులు మంజూరు చేశారు. దీంతో అధికారులు ప్రతి గ్రామంలో వైకుంఠధామం నిర్మాణాలు మొదలు పెట్టారు. కాని నాసిరకమైన ఇసుక, సిమెంట్ వాడటంతో వైకుంఠధామాల నిర్మాణాలు అధ్వానంగా ఉన్నాయి. వర్గల్ మండల పరిధిలోని 18 గ్రామపంచాయతీల్లో వైకుంఠధామాల నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ ఎక్కడ అధికారులు నాణ్యత, నిబంధనలు పాటించడం లేదు. కాంట్రాక్టర్లు ఇచ్చే మామూళ్లకు ఆశపడి అభివృద్ధి పనులలోని నాణ్యతను పక్కనబెట్టారు. ఇటీవల వర్గల్ మండల కేంద్రం సమీపంలో నిర్మిస్తున్న వైకుంఠధామం స్లాబ్ వేయకుండానే నిర్మించిన పునాదులు కూలిపోతున్నాయి. నాసిరకం ఇసుక, సిమెంట్‌తో నిర్మిస్తుండటంతోనే కూలిపోతున్నాయని గ్రామస్థులు అంటున్నారు. వాటర్ క్యూరింగ్ సరిగ్గా లేకపోవడంతో చేసిన నిర్మాణానికి పెచ్చులూడుతున్నాయి. వైకుంఠధామం నిర్మాణాల్లో నాణ్యత నిబంధనలు పాటించాలని పలుమార్లు హెచ్చరిస్తున్నా కాంట్రాక్టర్లు, అధికారులు పట్టించుకోవడం లేదు. సంబంధిత శాఖల అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై నాణ్యతను పక్కనబెట్టి సొమ్ము చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ స్పందించి ప్రజల కోసం నిర్మిస్తున్న వైకుంఠధామాలు నాణ్యతతో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



వర్గల్ కేంద్రంలో నాసిరకమైన సిమెంట్, ఇసుకతో నిర్మిస్తున్న వైకుంఠధామం

సీఎంను కలిసిన చైర్మన్, వైస్‌చైర్‌పర్సన్



సీఎంకు బొకేను అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న చైర్మన్ భాస్కర్



సీఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైస్‌చైర్‌పర్సన్ అరుణాభూపాల్‌రెడ్డి

గజ్వేల్, జనవరి 2: జీపీఎస్సీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, జీపీఎస్సీ వైస్ చైర్‌పర్సన్ దుంబాల అరుణభూపాల్‌రెడ్డి దంపతులు సీఎం కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో కేసీఆర్‌ను కలిసిన ఆయన బొకే అందించి, శుభాకాంక్షలు తెలిపారు.

'ఎన్‌ఎంసీ బిల్లును ఉపసంహరించుకోవాలి'

గజ్వేల్, జనవరి 2: ప్రస్తుతం అమలులో ఉన్న మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న నేషనల్ మెడికల్ కమిషన్ బిల్లును ఉపసంహరించుకోవాలని నేషనల్ మెడికల్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ నరేశ్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోతున్న ఈ బిల్లుకు వ్యతిరేకంగా మంగళవారం బ్లాక్ డేగా నిర్ణయించి, స్వచ్ఛందంగా తమ ఆసుపత్రులను మూసివేసి ఐఎంఏ వైద్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త బిల్లు వల్ల వైద్య వృత్తిపై ఇతరుల అజమాయిషీ పెరుగుతుందన్నారు. దీంతో వృత్తికి భంగం కలిగే అవకాశముందన్నారు. వైద్య విద్యను అభ్యసించడానికి నిరుపేదలు దూరమవుతారని, వైద్య వృత్తి ప్రమాణాలు క్షీణిస్తాయని తెలిపారు. నిరసన తెలిపిన వారిలో గజ్వేల్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పెంటాచారి, కార్యదర్శి డాక్టర్ లింగం, ఐఎంఏ సభ్యులు చంద్రారెడ్డి, వాసవాచారి, మల్లయ్య, నాగమున్నయ్య, రాజ్‌కుమార్, సాయినాథరెడ్డి, శ్రీధర్, సాయి, మహేశ్, సురేశ్ తదితరులున్నారు.



గజ్వేల్‌లో విలేకరులతో మాట్లాడుతున్న ఐఎంఏ వైద్యులు

'డీసీసీబీ చైర్మన్‌ను వెంటనే అరెస్టు చేయాలి'

గజ్వేల్, జనవరి 2: దళితులపై దాడిచేసిన డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డిని, అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గాలెంక నర్సింలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని ఆయన స్వగృహంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కొండపాక మండలకేంద్రానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ శ్రీను, అదే మండలంలోని వెలికట్ట గ్రామానికి చెందిన సంపత్‌పై చిట్టి దేవేందర్‌రెడ్డి అనుచరులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేవేందర్‌రెడ్డి ప్రోద్భలంతో, ఆదేశాలతోనే ఆయన అనుచరులు దాడికి దిగారని ఆరోపించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక అటు రాష్ట్రంలో, ఇటు జిల్లాలో దళితులపై దాడులు ఎక్కువయ్యాయన్నారు. సాక్షాత్తు సీఎం నియోజకవర్గంలోనే ఈ సంఘటన జరుగడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని దళితులపై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ బైరం శివకుమార్, మండలాధ్యక్షుడు సత్తయ్య, భరత్, కోనాపురం యాదగిరి, తదితరులున్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు గాలెంక నర్సింలు

'పట్టుదలతో జీవిత గమ్యాన్ని సాధించాలి'

కొండపాక, జనవరి 2: విద్యార్థిదశ కీలకమైనదని, అందులోనే ఆనందం దాగి వుందని సిద్దిపేట అడిషనల్ పోలీస్ కమిషనర్ బాబురావు అన్నారు. కొండపాకలోని వేద ఇంటర్నేషనల్ పాఠశాలలో నూతన సంవత్సర సంబురాలను సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టుదలతో జీవిత గమ్యాన్ని సాధించాలని విద్యార్థులకు సూచించారు. అబ్దుల్‌కలాంను ఆదర్శనంగా తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జోసెఫ్‌కిరణ్ తదితరులు మాట్లాడారు. విద్యార్థులు, తల్లితండ్రులు నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న సిద్దిపేట సీపీ బాబురావు

బస్టాండు కోసం తీర్మానం

వర్గల్, జనవరి 2: వర్గల్‌లో బస్టాండ్ నిర్మాణం త్వరగా చేపట్టాలని గ్రామస్థులు గ్రామసభలో తీర్మానం చేశారు. వర్గల్ గ్రామ పంచాయతీ వద్ద మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గ్రామసభ తీర్మాణం చేశారు. అలగే అంగన్‌వాడి సొంత భవనాలు లేక, సీసీ రోడ్లు నిర్మించాలని తీర్మానించారు. సమస్యలను పరిష్కరిస్తామని సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. గ్రామకార్యదర్శి హేమలత, వార్డు మెంబర్లు, తదితరులున్నారు.

4 నుంచి వైద్య శిబిరాలు

రాయపోల్, జనవరి 2: జనవరి నాలుగవ తేదీ నుంచి 27వరకు గ్రామాల్లో 30 ఏళ్లు దాటిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇందుప్రియాల్ విద్యాధికారి రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం దౌల్తాబాద్‌లో అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పీఈసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఈవో నర్సమ్మ, ఎంపీటీసీ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'గొర్రెల కాపరులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి'

గజ్వేల్, జనవరి2: గొర్రె కాపరులపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గజ్వేల్ కురుమసంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగదేవ్‌పూర్ మండలం చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన గొర్రె కాపరులు సిద్దయ్య, యాదయ్య, ఐలయ్యను అదే గ్రామానికి చెందిన పలువురు గాయపరచగా వారిని గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో కురుమ సంఘం నాయకులు పరామర్శించారు. వారు మాట్లాడుతూ గొర్రె కాపరులపై దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

'నష్టపరిహారం చెల్లించాలి'

ములుగు, జనవరి 2: పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు తమ్మలి శ్రీనివాస్, యూత్‌కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పత్తి పంటకు తెగులు సోకడంతో తీవ్రంగా నష్టపోయారని, రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.20 వేలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వారివెంట పీఏసీఎస్ డైరెక్టర్ కడపల్ల నర్సింహారెడ్డి, గజ్వేల్ నియోకజవర్గ యూత్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడపల్ల కిష్టారెడ్డి, నరేందర్‌రెడ్డి తదితరులున్నారు.

'క్షీరాభిషేకం'

జగదేవ్‌పూర్, జనవరి 2: రాష్ట్ర రైతులకు 24గంటల కరెంట్ ఇవ్వడంపై టీఆర్ఎస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ రేణుకయాదగిరి, జడ్పీటీసీ రాంచంద్రం మాట్లాడారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుండ రంగారెడ్డి, సర్పంచులు కరుణాకర్, గణేశ్, మహేందర్, తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కొండపాక,జనవరి2: జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలండర్‌ను కొండపాకలో ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు తోట సతీష్, మురళి, పద్మ, కరుణ తదితరులున్నారు.

వర్గల్‌లో

వర్గల్, జనవరి 2 : బ్రైట్‌వే 2018 క్యాలెండర్‌ను మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఎంపీడీవో భిక్షపతి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, బ్యాంక్ ఆఫ్ బరోడా మెనేజర్ అజయ్ ఆవిష్కరించారు.

డైరీ ఆవిష్కరణ

కొండపాక, జనవరి2: టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, డైరీని ఎంఈవో పీ.శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం మండలంలోని సిరిసినగాండ్ల ఉన్నత పాఠశాల వద్ద ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ విజయేందర్‌రెడ్డి, హెచ్‌ఎం కరుణాకర్‌రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మార్పీఎస్ శిక్షణ తరగతులు

రాయపోల్, జనవరి 2: ఈనెల 6,7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజకీయ శిక్షణా తరగతులను విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి దుర్గని నర్సింలు, దౌల్తాబాద్ మండలాధ్యక్షుడు బాలిగారికృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం దౌల్తాబాద్‌లో శిక్షణా తరగతుల కరపత్రాలను విడుదల చేశారు.

ఎన్‌సీడీలపై శిక్షణ

వర్గల్, జనవరి 2: వర్గల్ ఉన్నత స్థాయి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఎన్‌సీడీలపై మండల వైద్యాధికారి మాధవి మంగళవారం ఆశ వర్కర్లకు, ఏఎన్ఎమ్‌లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆశ, ఏఎన్ఎమ్‌లు ఈనెల 2వ నుంచి 31వరకు ప్రతిగ్రామంలో వైద్య శిబిరం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భిక్షపతి, ఆశ వర్కర్లు, ఏఎన్ఎమ్‌లు ఉన్నారు.

'జీపీడీపీని అమలు చేయాలి'

జగదేవ్‌పూర్, జనవరి 2: గ్రామాభివృద్ధి ప్రణాళిక అమలుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జగదేవ్‌పూర్ సర్పంచ్ కరుణాకర్ పిలుపునిచ్చారు. మంగళవారం జగదేవ్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జీపీడీపీకమిటీల సమావేశం నిర్వహించారు. ఈవోపీఆర్డీ రాంరెడ్డి, ఈవో నరేందర్‌రెడ్డి ఉన్నారు.



102 జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్‌లో బాలింతలను ఇంటికి తీసుకెళ్తున్న సిబ్బంది

బాలింతల పాలిట జననీ

- విశిష్ట సేవలందిస్తున్న 102 జననీ అంబులెన్స్
- 25 కి. మీ. ఉచితంగా గమ్యం వరకు చేరవేత
- ఆనందం వ్యక్తం చేస్తున్న బాలింతలు
- సత్ఫలితాలిస్తున్న ప్రభుత్వ సేవలు

సిద్దిపేట కల్చరల్, జనవరి2: ప్రభుత్వ ఆస్పత్రుల్లో గర్భిణులు డెలివరీ చేయించుకునేందుకు ప్రభుత్వం అత్యుత్తమమైన సేవలందిస్తుంది. ఆస్పత్రుల్లో ప్రసూతికి వచ్చే గర్భిణులకు కేసీఆర్ కిట్టుతో పాటు, ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుంది. అంతే కాకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీ అయిన బాలింతలను డిశ్చార్జి తరువాత వారి ఇంటికి సురక్షితంగా చేర్చడానికి 102 జననీ అంబులెన్స్ ద్వారా విశిష్ట సేవలందిస్తుంది.

గర్భిణుల తాకిడి

ఈ ఏడాది జూన్‌లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్టుతో సిద్దిపేట పట్టణంలోని మాతా శిశు ఆస్పత్రికి (ఎంసీహెచ్)లో గర్భిణుల తాకిడి పెరిగింది. కేసీఆర్ కిట్టుతో పాటు ఆసుపత్రుల్లో వైద్యులు అందిస్తున్న సేవల తీరుపై ప్రజలకు నమ్మకం కలిగించడంతో గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల వైపు మొగ్గు చూపుతున్నారు. రోజు రోజుకూ గర్భిణుల సంఖ్య కూడా పెరుగుతోంది. దీంతో మాతా శిశు ఆస్పత్రి గర్భిణులతో కిటకిటలాడుతోంది.



25 కిలోమీటర్ల పరిధిలో102 సేవలు

మాతా శిశు కేంద్రంలో ప్రసవించి డిశ్చార్జీ తర్వాత బాలింతలను సిద్దిపేట నుంచి 25 కిలోమీటర్ల పరిధిలోని గ్రామాల వరకు క్షేమంగా 102 జననీ అంబులెన్స్‌లో గమ్యానికి చేర్చుతున్నారు. గర్భిణులకు పురిటి నొప్పులు వస్తే 108 అంబులెన్స్ ద్వారా ఆస్పత్రికి తీసుకురావడం, ప్రసూతి తర్వాత 102 అంబులెన్స్‌లో సురక్షితంగా చేర్చుతుండడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ సహకారంతోనే

నిరుద్యోగులైన ఎస్సీ యువతకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో 2016లో సిద్దిపేటకు చెందిన యువకులకు అంబులెన్స్‌లను మంజూరు చేశారు. ఆ అంబులెన్స్‌ల్లో సిద్దిపేట మాతా శిశు కేంద్రానికి వచ్చిన గర్భిణులను డెలివరీ తరువాత సురక్షితంగా చేరవేసేలా బాధ్యతలు అప్పగించారు. ఒక్కో బాలింతను విడిచి పెట్టడానికి గాను అంబులెన్స్‌లో డీజిల్‌తో కలుపుకుని ప్రభుత్వం రూ. 250 చెల్లిస్తుంది.



ఉపయోగకరంగా ఉంది

ప్రభుత్వం గర్భిణుల కోసం ప్రవేశ పెట్టిన పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. అంతేకాకుండా ఆస్పత్రికి రావడానికి 108 వాహనం, డెలివరీ తరువాత 102 వాహనంలో ఇంటి వద్దకు చేర్చాలన్న ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. గతంలో ప్రభుత్వ ఆస్పత్రులకు రావాలంటే భయంగా ఉండేది. నేడు ఆ పరిస్థితి లేదు.

– వనిత, బుస్సాపూర్



సౌకర్యంగా ఉంది

సిద్దిపేటలోని మాతా శిశు ఆస్పత్రిలో సౌకర్యాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయి. డెలివరీ తరవాత మహిళలను అంబులెన్స్‌లో ఉచితంగా ఉచితంగా ఇంటికి ఆనందంగా ఉంది. ప్రభుత్వం ఇన్ని ఉచిత సౌకర్యాలు కల్పించడం గతంలో ఎప్పుడూ చూడలేదు.

– నవ్య, పాలమాకుల

సురక్షితంగా చేరవేస్తున్నా



గతంలో ఉపాధి లేకపోవడంతో ప్రభుత్వం ఉపాధి కల్పించాలని విన్నవించుకోవడంతో ప్రభుత్వం అంబులెన్స్ వాహనాలందించి 102 పేరుతో ఉపాధి కల్పించించింది. నెలలో సుమారు 400 మందిని ఆస్పత్రిలో ఉన్న రెండు అంబులెన్స్‌ల ద్వారా వారి ఇంటికి చేరుస్తున్నాము. సిద్దిపేట నుంచి 25 కి.మీ మేరకు 102 జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ ద్వారా సేవలనందిస్తున్నాను.

– మోహన్, 102 డ్రైవర్



సిద్దిపేటలోని ఎంసీహెచ్ ఆస్పత్రి

డబుల్ బెడ్‌రూం ఇళ్లతో పేదోడి కల సాకారం



- సొంతమవుతున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్లు
- ఆనందోత్సాహంలో దళితులు
- మంత్రి హరీశ్‌రావు చొరవే అంటున్న దళితులు

చిన్నకోడూరు, జనవరి2: నాడు ఒక వైపు వర్షం పడుతుంటే మరోవైపు గూన పెంకుల సందుల్లోంచి వర్షపు చినుకులు ఇంట్లో పడి ఇల్లంతా ఉరుస్తే ఆ రాత్రంతా భయం భయంగా నిద్రపోయే దుస్థితి. ఇల్లు ఉరిసే చోట గిన్నెలు పెట్టి, ఉరవని స్థలంలో పిల్లలను పడుకోబెట్టి బిక్కు బిక్కుమంటూ కాలం వెల్లదీసిన రోజులవి. జోరువాన కురిస్తే ఇల్లు ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతికిన దళిత కుటుంబాల జీవన చిత్రమిది. ఇలాంటి దుస్థితి ఇక ఉండదు. ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూం ఇళ్లు వీరి జీవన విధానాన్ని మార్చనున్నాయి. వారి సొంతింటి కల నెరవేరనుంది. సిద్ధమైన డబుల్ బెడ్ రూం ఇళ్లు వారికి సొంతం అవుతున్న వేళ మా ఇంటి వెలుగు మంత్రి హరీశ్‌రావు అంటూ పేద దళితులు సంబర పడుతున్నారు.

చిన్నకోడూరు మండలం అనంతసాగర్ గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చివరి దశకు చేరుకున్నాయి. గతంలో డబుల్‌బెడ్‌రూం పథకంలో ఇళ్లను తొలుతగా తమ గ్రామానికి మంజూరు చేయాలని యువకుడైన దళిత సర్పంచ్ మెట్ల శంకర్ మంత్రి హరీశ్‌రావుకు విన్నవించుకున్నారు. దీంతో హరీశ్‌రావు 35 ఇళ్లను మంజూరు చేశారు. ఇందులో మొదటగా మొత్తానికే ఇల్లు లేనివారు, కిరాయికి ఉంటున్నవారు, గుడిసెలో ఉంటున్నవారి జాబితాను తహసీల్దారు రాజిరెడ్డి పర్యవేక్షణలో రెవెన్యూ బృందం సర్వే నిర్వహించింది. వాస్తవ అర్హులైన పేదవాళ్ల జాబితా రూపొందించి డ్రా తీశారు. అందులో 35 మందిని ఎంపిక చేశారు. ఈ ఇళ్లను రాజీవ్ రహదారి పక్కన అనంతసాగర్ సరస్వతీ ఆలయం కమాన్‌కు ఎదురుగా నిర్మిస్తున్నారు.



కూలిపోయిన కస్తూరి కనకవ్వ ఇల్లు

ఇప్పటివరకు 30 ఇళ్లు పూర్తయ్యాయి. మరో 5 చివరిదశ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఎస్సీ కాలనీలోని పేదలు బుర్ర లక్ష్మి, మెట్ల లచ్చవ్వ, కస్తూరి కనకవ్వ, నూనె యాదవ్వ డబుల్ బెడ్ రూం లబ్ధిదారులుగా ఎంపికయ్యారు. సొంతింటి కళ నెరవేరుతున్న వారిని ఆంధ్రజ్యోతి పలకరించగా అభిప్రాయాన్ని వెల్లడించారు.



అనంతసాగర్ గ్రామంలో ఇళ్ల పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)

గూడు లేని మాకు ఇల్లు వస్తుంది

వర్షాలకు ఇల్లంతా ఊర్వడంతో సగం కూలిపోయింది. దాంతో గ్రామంలోని తోట రాములు ఇంట్లో కిరాయికి ఉంటున్నం. నాకు ముగ్గురు కూతుళ్లు, ఒక కొడుకు. ఇంకా బిడ్డల పెళ్లిళ్లు కాలేదు చదువుకుంటున్నారు. వాళ్లను సాదడమే కష్టం. ఇప్పుడు మంత్రి హరీశ్‌రావు సారు సొంతిళ్లు కట్టిస్తున్నాడు.

–కస్తూరి కనకవ్వ

కూలిపోయిన యాదవ్వ ఇల్లు



హరీశ్‌రావు సార్ వెలుగు నింపుతుండు

మా ఇళ్లు వర్షాలకు కూలిపోయింది. 10 ఏళ్లు అవుతుంది. కిరాయికి ఉంటున్నాము. నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు. మాకు మంత్రి హరీశ్‌రావు సార్ డబుల్‌బెడ్ రూం ఇల్లు నిర్మించి ఇస్తుండ్రు. మాకు చాలా సంతోషంగా ఉంది. మా బతుకుల్లో మంత్రి హరీశ్‌రావు సార్ వెలుగు నింపుతుండు.

–నూనె యాదవ్వ

దళితుల బతుకుల్లో మార్పు



ఇదంతా మంత్రి హరీశ్‌రావు చలవే. ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తూ వారికి ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. నా హయాంలో పూర్తి కావడం ఆనందంగా ఉంది. మరో 25 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు ప్రతిపాదనలు సిద్ధం చేశాం. పేదోడి ఇంట వెలుగుల పంట పండబోతోంది. ఈ డబుల్ బెడ్ రూం ఇళ్లను త్వరలో మంత్రి హరీశ్‌రావు ప్రారంభించనున్నారు.

– మెట్ల శంకర్, సర్పంచ్



మెట్ల లక్ష్మి ప్రస్తుత ఇల్లు

హరీశ్‌రావు సార్ పుణ్యమే

మాది రేకుల ఇల్లు. మేము జీవనం సాగించడమే చాలా కష్టం. నాకు ఇద్దరు కొడుకులు, ఒకడు ఐదో తరగతి, మరొ ఈ మధ్యే బడికెళ్తున్నాడు. నా భార్య, నేను కూలికి వెళ్తేనే కడుపు నిండుతుంది. మాకు సొంతంగా ఇల్లు కట్టుకునే స్థోమత లేదు. అలాంటి మాకు మంత్రి హరీశ్‌రావు సార్ ఇల్లు కట్టించి ఇస్తుండంటే.. అదంతా ఆ సార్ పుణ్యమే. మేము ఎన్నటికీ సార్‌ను మరువలేం.

– మెట్ల లక్ష్మి

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తాత్కాలికంగా నివాసముంటున్న బుర్రలక్ష్మి



పీహెచ్‌సీలో తలదాచుకుంటున్నాం

ఇల్లు ఎప్పుడో కూలిపోయింది. కూలీకి పోయి బతుకుతున్నం. నాకు ఇద్దరు కూతుళ్లు, ఒక్క కొడుకు. వాళ్లను పోషించడమే కష్టం. ఇల్లు ఎక్కడ కిరాయికి దొరకపోవడంతో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంలో తలదాచుకుంటున్నం. అలాంటి మాకు సొంతిళ్లు వస్తుందంటే మా సంతోషం అంతా ఇంతా కాదు. అదంతా సర్కార్ మాపై చూపిన దయ. ఏ జన్మలో చేసుకున్న పుణ్యమో మాకు ఇల్లు వస్తుంది.


–బుర్రలక్ష్మి

ధీశాలి సావిత్రీబాయి పూలే

- పురుషాధిక్య సమాజంపై పోరు బావుటా
- మహిళా అక్షరాస్యత, సాధికారతకు కృషి
- దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలు
- నేడు 187వ జయంతి

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ధీర వనిత సావిత్రి బాయి పూలే. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సేవలందించి, పూనెలో పాఠశాల స్థాపించి మహిళల సాధికారతకు కృషి చేసిన సావిత్రి బాయి 187వ జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం...





జ్యోతిబాపూలే

అక్కన్నపేట, సిద్దిపేట రూరల్, జనవరి2: అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే చూపిన బాటలో మహిళా సాధికారత కోసం నడుం బిగించిన ధీశాలి సావిత్రి బాయి పూలే. దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రి బాయి బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కంకణ బద్దులయ్యారు. అప్పటి పురుషాధిక్య సమాజం నుంచి ముఖ్యంగా అగ్ర వర్ణాల పెద్దల నుంచి అనేక అవమానాలు, చిత్కారాలు ఎదుర్కొన్నారు. అయినప్పటికీ ఆ ధీర వనిత వెను తిరిగి చూడలేదు. 18 వ శతాబ్దంలో మహిళలను వంటింటి కుందేళ్లుగా భావించే రోజుల్లో వారిని అతి కష్టం మీద గడప దాటించి, బడిలో చేర్పించి అక్షరాలు నేర్పించారామే. 1948లో మహరాష్ట్రలోని పూనె పరిధిలోని బుధవార్ పేటలోని పాఠశాలలో దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చేరారు. అదే సంవత్సరం మే 15న పూనెలోనె మరో పాఠశాలను స్వయంగా ప్రారంభించారు. ఆమెవెంట సుగుణబాయ్, ఫాతిమ అనే ఉపాధ్యాయులు ఉండేవారు. మహిళలకు విద్యా బుద్దులు నేర్పడమే కాకుండా సావిత్రి బాయి సతీసహగమనం, బాల్య వివాహల్లాంటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడారు. భర్త చనిపోయిన స్త్రీలకు శిరోముండనం చేయించడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు.

దాడులకు వెరువకుండా

సాంప్రదాయం, సాంస్కృతి పేరిట మహిళలను కట్టు బానిసలుగా చూసే పురుషాధిక్య అగ్రవర్ణ సమాజం సావిత్రి బాయి సంస్కరణలను వ్యతిరేకించింది. ఈ క్రమంలో ఆమెపై పలువురు దాడులు చేశారు. సావిత్రిబాయిపూలే వాటికి వెరవలేదు. పూలే దంపతులకు పిల్లలు లేక పోవడంతో ఓ బ్రాహ్మణ స్త్రీకి జన్మించిన అనాథ బాలుడు యశ్వంత్‌ను దత్తత తీసుకుని చదవించి డాక్టర్‌ను చేశారు. జ్యోతిరావు పూలే మరణాంతరం సావిత్రిబాయి, యశ్వంత్ కలిసి పూలే సత్యశోధక సమాజ్ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లారు. ప్లేగు వ్యాధితో బాధ పడుతున్న వేలాది మందికి చికిత్స అందించిన సావిత్రి బాయి అదే వ్యాధితో 1897 మార్చి 10న కన్నుమూశారు.

రైతు కుటుంబంలో జన్మించి ఉన్నత స్థానాలకు

సావిత్రిబాయి పూలే మహరాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ గ్రామంలో 1831 జనవరి 3న రైతు కుటుంబంలో జన్మించింది. ఆమె కుటుంబానికి తెలంగాణలో బంధువులు కూడా ఉన్నారు. సావిత్రి బాయి 9సంత్సరాల వయస్సులో 12 ఏళ్ల జ్యోతిరావు పూలెను 1840లో వివాహం చేసుకున్నారు. ఆమె జ్యోతీరావు పూలె ప్రోత్సాహంతో ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలైంది. ఆమె పాఠశాలను ప్రారంభించనప్పుడు తన వయస్సు 18 సంవత్సరాలు మాత్రమే. 1854లో కావ్యపూలే, 1891లో పావన కాశీ సుభోధ్ రత్నాకర్ అనే కవితా సంపుటిలను ప్రచురించారు.

పూలే చూపిన బాటలో నడవాలి



మహిళల అభ్యున్నతికి పాటు పడిన మహనీయురాలు సావిత్రి బాయి పూలే. 18వ శతాబ్దంలో పురుషాధిక్య సమాజానికి వ్యతిరేకంగా మహిళల కోసం గలం విప్పిన ధీర వనిత. ఆమె నింపిన స్ఫూర్తితోనే మహిళల్లో అక్ష్యరాస్యతకు బీజం పడింది. ఆమె చేసిన సేవలు చీర స్థాయిగా నిలిచి పోయాయి. సావిత్రి బాయి చూపిన బాటలో మహిళలంతా ముందు సాగాలి.


– మంగ, ఎంపీపీ, హుస్నాబాద్

మహిళలు ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రి బాయి పూలే మహిళల పాలిట ప్రత్యక్ష దైవం. పురుషాధిక్య సమాజంలో మహిళల హక్కుల కోసం ఆమె తుది శ్వాస వీడే వరకు పోరాడారు. అత్యున్నత భారతీయ మహిళల్లో ఆమె స్థానం ప్రత్యేకమైంది. మహిళలంతా ఆమెను ప్రత్యేకంగా ఆదర్శంగా తీసుకోవాలి.

– విజయలక్ష్మి, సర్పంచ్, మీర్జాపూర్



ఆమె సేవలు చిరస్మరణీయం

సావిత్రి బాయి గొప్ప సంఘ సంస్కర్త, సతీసహగమనం, బాల్య వివాహల్లాంటి సామజిక దురాచారాలపై పోరాడారు. ముఖ్యంగా మహిళల అక్షరాస్యత కోసం ఏనలేని కృషి చేశారు. మహిళా లోకానికి ఆమె చేసిన సేవలు చిరస్మరణీయం.

- రమ్య, ఆర్ఐ, అక్కన్నపేట

ఆదర్శమూర్తి సావిత్రీబాయి

భారతదేశ చరిత్రలో మొదటి ఉపాధ్యాయురాలిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి పూలే నేటి యువతులకు ఆదర్శమూర్తి. ఉపాధ్యాయురాలుగా, సంఘ సంస్కర్తగా, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఖ్యాతి గాంచిన సావిత్రిబాయి జయంతిని జ్ఞాన దినంగా ప్రభుత్వం ప్రకటించాలి.



– జూపల్లి పద్మ, ఉపాధ్యాయురాలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తడకపల్లి గ్రామం



పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా సావిత్రిబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి. మహిళల కోసం పాఠశాల ప్రారంభించిన ఘనత సావిత్రిబాయి పూలేది. నాడు ఆమె కృషి ఫలితమే ఇవాళ నేను అక్షరాస్యురాలిగా ఎదిగి ప్రభుత్వ ఉద్యోగస్తురాలిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాను.

– యమున, అంగన్‌వాడీటీచర్

What do you do to start the slide show

Computer Awareness

1. **Object Oriented Programming (OOP) is a _______philosophy:**
   a) Network b) Design
   c) Data Type d) None of These
2. **OOP uses a different set of programming languages than old procedural programming languages such as:**
   a) C b) Pascal c) Both of Above
   d) None of These
3. **One of the principal advantage of object oriented programming techniques over procedural programming techniques is that they enable programmers to create ______that do not need to be changed when a new type of object is added:**
   a) Networks b) Modules
   c) Data Slates d) None
4. **Which among the following definitions are correct:**
   a) Object - Any entity that has state and behavior is known as an object.
   b) Class - Collection of objects is called class. It is logical entity.
   c) Inheritance -When one object acquires all the properties and behaviors of parent object its know as inheritance. It provides code re-usability and is used to achieve run time polymorphism.
   d) All of the above
5. **Which one among the following is incorrect about 'class':**
   a) A class is simply a representation of the type of object.
   b) It is blueprint or plan or template that describes the details of an object.
   c) A class is the blue print from which the individual objects are created. It is composed of three things - a name, attributes and operations d) None of These
6. **______provides a powerful and natural mechanism for organizing and structuring your software. It also explains how classes inherit state and behavior from their super classes and explains how to derive one class from another using the simple syntax provided by the java programming language:**
   a) Object b) Inheritance
   c) Class d) None of These
7. **An _____ is a contract between a class and the outside world. When a class implements an interface, it promises to provide the behavior published by that _______:**
   a) Object b) Interface
   c) Package d) None of These
8. **A ____ is a namespace for organizing classes and interfaces in a logical manner. Placing your code into ______ makes large software projects easier to manage. This section explains whythis is useful and introduces you to the Application Programming Interface (API) provided by the Java Platform:**
   a) Inheritance b) Object
   c) Package d) None of These
9. **SRP stands for:**
   a) Server Responsibility Principle
   b) Single Responsibility Principle
   c) Standard Responsibility Principle
   d) None of These
10. **OCP stands for:**
    a) Open Closed Principle
    b) Open Class Principle
    c) Organized Closed Principle
    d) None of These
11. **LSP stands for:**
    a) Local Substitution Principle
    b) Liskov Substitution Principle
    c) Labeled Substitution Principle
    d) None of These
12. **DIP stands for:**
    a) Domain Inversion Principle
    b) Diodic Inversion Principle
    c) Dependency Inversion Principle
    d) None of These
13. **ISP stands for:**
    a) Interface Segregation Principle
    b) Internet Segregation Principle
    c) Informal Segregation Principle
    d) None of These
14. **OOP was practiced in the:**
    a) 1970s b) 1980s
    c) 1960s d) None of These
15. **Classic OOP - Object Oriented programming can be traced back to a language called Simula, and in particular Simula 67, which was popular during the _____:**
    a) 1930s b) 1960s
    c) 1950s d) None of These
16. **Full form of DOS:**
    a) Disk Operating System
    b) Disk Operating Software



    c) Digital Output System
    d) None of These
17. **DOS file names are restricted to:**
    a) 5 Characters
    b) 6 Characters
    c) 8 Characters
    d) None of These
18. **OLE stands for:**
    a) Operational Linking and Enabling
    b) Object Linking and Enabling
    c) Object Linking and Embedding
    d) None of These
19. **Which shows the name of file:**
    a) Title Bar b) Menu Bar
    c) Standard Tool Bar
    d) None of These
20. **Open, Print and Save display on:**
    a) Menu Bar b) Standard Tool Bar
    c) Title Bar d) None of These
21. **Font type, Font size, Bold, Underline, Bullets, Alignment display on:**
    a) Menu Bar b) Formatting Tool Bar
    c) Standard Tool Bar
    d) None of These
22. **Presentations made on:**
    a) MS Word b) MS Excel
    c) MS Power Point
    d) None of These
23. **Slides prepares in:**
    a) MS Word b) MS Power Point
    c) MS Excel d) None of These
24. **Full form of DBMS:**
    a) Data Base Management System
    b) Document Base Management System
    c) Digital Base Management System
    d) None of These
25. **RDBMS means:**
    a) Relational Data Base Management System
    b) Reliable Data Base Management System
    c) Relational Document Base Management System d) None of These
26. **Full form of WWW:**
    a) World Wire Web
    b) World Wide Web
    c) World Width Web
    d) None of These
27. **Full form of IP:**
    a) Internet Programming
    b) Internet Protection
    c) Internet Protocol
    d) None of These
28. **PPP stands for:**
    a) Point Power Protocol
    b) Point to Point Protocol
    c) Power Point Presentation
    d) None of These
29. **URL is:**
    a) Uniform Resource Locator
    b) Universal Region Locator
    c) Uninterrupted Resource Locator
    d) None of These
30. **KVM stands for:**
    a) Keyboard Verstality in Mouse
    b) Keyboard, Video, Mouse
    c) Keyboard, Video, Music
    d) None of These
31. **SAN refers to:**
    a) Storage Area Network
    b) Sample Annual Numbers
    c) Search Access Network
    d) None of These
32. **Full form of COMPUTER is:**
    a) Compulsory Operated Machine Privately Used for Technology Education and Research
    b) Commonly Operated Machine Particularly Used for Technology Education and Research
    c) Conveniently Operated Method Particularly Used for Technology Education and Research
    d) None of These
33. **COBOL is:**
    a) Common Business Oriented Language
    b) Computer Basics in Other Language
    c) Computer Business Oriented Language
    d) None of These
34. **Ctrl + A is for:**
    a) To Save b) To Select Whole Area
    c) To Bold d) None of These
35. **Ctrl + S is for:**
    a) To Italic b) To Redo
    c) To Save d) None of These
36. **SIM means:**
    a) Speed In Mobile
    b) Special Identity Module
    c) Subscriber Identity Module
    d) None of These
37. **CPU is:**
    a) Control Processing Unit
    b) Computer Programming Unit
    c) Central Processing Unit
    d) None of These
38. **Cable TV network is example of:**
    a) MAN b) LAN
    c) VAN d) None of These
39. **RAM stands for:**
    a) Read Access Memory
    b) Random Access Memory
    c) Rewritable Access Memory
    d) None of These
40. **ROM stands for:**
    a) Read Operating Memory
    b) Random Oriented Memory
    c) Read Only Memory
    d) None of These
41. **Which device connects LAN to Internet :**
    a) HTML b) Bridge
    c) Router d) None of These
42. **Sending an E-mail is similar to:**
    a) Drawing a Picture
    b) Talking On the Phone
    c) Writing a Letter
    d) None of These
43. **What do you do to start the slide show:**
    a) Click on Go
    b) Click on Slide Show Icon
    c) Turn on Transition d) None of These
44. **To print the power point presentation, press:**
    a) Ctrl + K b) Ctrl + T
    c) Ctrl + P d) None of These
45. **Shortcut key for Subscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
46. **Shortcut Key for Superscript is:**
    a) Ctrl + = b) Ctrl + -
    c) Ctrl + Shift + = d) None of These
47. **Shortcut Key for insert hyperlink in document is:**
    a) Ctrl + H b) Ctrl + K
    c) Ctrl + L d) None of These
48. **We can detect spelling and grammar error by:**
    a) Press Shift + F7 b) Press F7
    c) Press Alt + F7 d) None of These
49. **Shortcut Key for font dialog box is:**
    a) Ctrl + F b) Ctrl + G
    c) Ctrl + D d) None of These
50. **Shortcut Key for Find and Replace dialog box is:**
    a) Ctrl + H b) Ctrl + F
    c) Both of Above d) None of These

- K.S.Padmavathi

Answers

1)b	11)b	21)b	31)a	41)c
2)c	12)c	22)c	32)b	42)c
3)b	13)a	23)b	33)a	43)b
4)d	14)b	24)a	34)b	44)c
5)e	15)b	25)a	35)c	45)a
6)b	16)a	26)b	36)c	46)c
7)b	17)c	27)c	37)c	47)b
8)c	18)c	28)b	38)a	48)b
9)b	19)a	29)a	39)b	49)c
10)a	20)b	30)b	40)c	50)a

అడ్మిషన్స్

నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్

ఫరీదాబాద్‌లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్, రెన్యూవబుల్ ఎనర్జీ & గ్రిడ్ ఇంటర్‌ఫేస్ టెక్నాలజీస్.
అర్హత: బిఇ/బిటెక్
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 15
వెబ్‌సైట్: http://npti.in/default.aspx

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్

టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్(టిస్) బీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్ లేదా తత్సమాన విద్యార్హత
వయోపరిమితి: 23 సంవత్సరాలు మించకూడదు
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
చివరి తేదీ: 2018 మార్చి 19
ప్రవేశపరీక్ష తేదీ: 2018 మే 5
వెబ్‌సైట్: http://admissions.tiss.edu

సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?

పాఠ్య ప్రణాళిక

1. ఏక కేంద్ర పద్ధతిలో లాభం
1) అన్ని పాఠ్యాంశాల మధ్య సహసంబంధం ఉంటుంది
2) ఉన్నత పాఠశాలలకు అనుకూలం
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) రుతువులకు అనుగుణంగా ఉంటుంది

2. శీర్షిక పద్ధతిలో లోపం
1) విషయాలు ఎక్కువ కాలం గుర్తుండవు
2) ప్రాథమిక తరగతులకు అనుకూలం కాదు
3) మనో వైజ్ఞానికంగా తగినది కాదు
4) పైవన్నీ

3. ఏక కేంద్ర పద్ధతిలో లోపం
1) మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశపెడతారు
2) విద్యార్థికి విసుగు రావచ్చు
3) సమగ్ర జ్ఞానం, పూర్తి అవగాహన కలుగుతుంది
4) మనో వైజ్ఞానికంగా తగినది

4. శీర్షికా పద్ధతిలో లాభం?
1) విద్యార్థి మానసిక స్థాయికి అనుగుణంగా పాఠ్యాంశాలు ప్రవేశ పెడతారు
2) ఒక విషయంపై పూర్తి అవగాహన ఏర్పడుతుంది
3) మనో వైజ్ఞానికంగా తగినది
4) విషయాలు ఎక్కువ కాలం గుర్తు ఉండవు

5. హంటర్ స్కోరు కార్డులో గరిష్ఠ గణనలు దేనికి కేటాయించారు?
1) మనో వైజ్ఞానిక ఆధారాలు
2) అభ్యసన అనుభవాలు
3) భాషా శైలి 4) విజయ జ్ఞానం

6. పాఠ్యపుస్తకం యాంత్రిక లక్షణం కానిది?
1) చేతిలో పట్టుకుని వెళ్లే పరిమాణంలో ఉండాలి
2) వాడిన కాగితం నాణ్యంగా ఉండాలి
3) ఆకర్షణీయమైన అట్ట, బైండింగ్ ఉండాలి
4) అక్షరాలు చిన్నవిగా సూక్ష్మంగా ఉండాలి

7. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలను భద్రపరచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా నిర్మాణ సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలుపబడి ఉంటే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

8. కిందివాటిలో రచయిత లక్షణం?
1) మంచి విద్యార్హత, అనుభవం కలిగి ఉండాలి
2) విషయంపై పట్టు కలిగి ఉండాలి
3) మార్పులు చేర్పులు తెలుసుకొని ఉండాలి
4) పైవన్నీ

9. వస్తువులను సేకరించడం, సైన్స్ క్లబ్ కార్యక్రమాలు వంటి కృత్యాల్లో విద్యార్థులు పాల్గొనేలా అవకాశాన్ని కల్పించే జీవశాస్త్ర ప్రణాళికా సూత్రం?
1) ఉపయోగితా సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) విద్యార్థి కేంద్రీకృత సూత్రం
4) విరామ సమయ సద్వినియోగ సూత్రం

10. నిర్దిష్టమైన పాఠ్య విషయాలను ఎన్నుకొని వాటిలోని మౌళిక విషయాలను కింది తరగతుల్లో, క్లిష్టమైన విషయాల్లో, పై తరగతుల్లో చెప్పే విధానంలో తయారు చేసిన పాఠ్య ప్రణాళికా పద్ధతి?
1) అంశాల పద్ధతి 2) యూనిట్ పద్ధతి
3) భావన పద్ధతి 4) ఏక కేంద్రక పద్ధతి

11. హంటర్ స్కోరు కార్డులో తక్కువ గణనలు దేనికి కేటాయించారు?
1) రచయిత విద్యాస్థాయి 2) వెల, యాంత్రిక లక్షణాలు
3) ఉపాధ్యాయుని సహకారం 4) 1, 3

12. హంటర్ స్కోరు కార్డులో భాషా శైలికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 140 మార్కులు
3) 110 మార్కులు 4) 120 మార్కులు

13. హంటర్ స్కోరు కార్డులో మనో వైజ్ఞానిక ఆధారాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 1200 మార్కులు 2) 300 మార్కులు
3) 250 మార్కులు 4) 350 మార్కులు

14. హంటర్ స్కోరు కార్డులో వెల, యాంత్రిక లక్షణాలకి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 100 మార్కులు 2) 150 మార్కులు
3) 200 మార్కులు 4) 50 మార్కులు

15. హంటర్ స్కోరు కార్డులో ఉపాధ్యాయుని సహకారానికి కేటాయించిన గరిష్ఠ గణన?
1) 40 మార్కులు 2) 100 మార్కులు
3) 150 మార్కులు 4) 50 మార్కులు

16. సహసంబంధ సూత్రానికి బలం చేకూర్చే పద్ధతి?
1) చారిత్రక పద్ధతి 2) భావనల పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) యూనిట్ పద్ధతి

17. శాస్త్ర సత్యాల ఆవిష్కరణలో మలుపులు, శాస్త్రవేత్తల కృషి ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి ద్వారా తెలుస్తుంది?
1) చారిత్రక 2) శీర్షిక
3) ఏక కేంద్ర 4) శాఖాంతర

18. శీర్షిక పద్ధతి ఏ సైకాలజీ సిద్ధాంతంపై ఆధారపడి తయారు చేశారు?
1) థార్న్‌డైక్ యత్నదోష సిద్ధాంతం
2) థార్న్‌డైక్ అభ్యసన సిద్ధాంతం
3) గెస్టాల్ట్ వాదం
4) బ్రూనర్ శిక్షణ సిద్ధాంతం

టిఆర్‌టి - 2017



19. జీవ పరిణామం అనే పాఠాన్ని 9వ తరగతిలో ప్రవేశపెట్టి అక్కడే పూర్తి చేశారు. అయితే అది ఏ పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏకకేంద్ర
3) రుతుక్రమ 4) సమైక్య పద్ధతి

20. మనం పీల్చే గాలి అనే పాఠాన్ని 3వ తరగతిలో ప్రవేశపెట్టి 4, 5, 6, 7 తరగతుల్లో చేశారు? అయితే అది ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్ర
3) రుతు క్రమ 4) సమైక్య

21. కన్ను పనిచేసే విధానాన్ని, కెమెరా పనిచేసే విధానంతో పోల్చి చెప్పడం ఏ పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక 2) ఏక కేంద్రక
3) రుతు క్రమ 4) సమైక్య

22. విద్యార్థుల్లో వివిధ ప్రక్రియా నైపుణ్యాలను పెంపొందించే పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

23. విజ్ఞాన శాస్త్ర బోధన ఉద్దేశాల్లో ముఖ్యమైనది 'శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇవ్వడం'. దీనిని పెంపొందించే పద్ధతి ఏది?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

24. విద్యార్థిని అన్వేషకుడి స్థానంలో ఉంచి శాస్త్రీయ పద్ధతిలో శిక్షణ ఇచ్చే పాఠ్య ప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) భావన 2) ప్రక్రియ
3) శాఖాంతర 4) శీర్షిక

25. COPES ముఖ్య ఉద్దేశం?
1) విద్యార్థి ప్రక్రియలో శిక్షణ ఇవ్వడం
2) మౌళిక భావనలను పెంపొందించడం
3) 1, 3 4) విద్యార్థి జ్ఞానాన్ని అందించడం

26. విషయానికి ప్రాధాన్యం ఇవ్వని పాఠ్యప్రణాళిక నిర్మాణ పద్ధతి?
1) శీర్షిక పద్ధతి 2) ఏక కేంద్రక పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

27. కరేల్ అనేది ఏ భాషకు చెందిన పదం?
1) లాటిన్ 2) గ్రీక్
3) ఫ్రెంచ్ 4) ఆంగ్లం

28. పాఠ్య ప్రణాళిక... విషయం, వనరులు, సామగ్రి, బోధన పద్ధతులు కలిగిన ఒక సంపూర్ణ ఛాయా సామర్థ్యం అని అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్(1960)
2) వెన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

29. ఉపాధ్యాయుని పర్యవేక్షణలో విద్యార్థులు నిర్వహించే కృత్యాల సముదాయమే విద్యా ప్రణాళిక అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) వెన్నింగ్ హామ్
3) హిరస్ట్, పీటర్స్ 4) స్పియర్స్

30 'పాఠ్య పుస్తకం బోధనకు ఉపకరించే పుస్తకం' అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

31. పాఠశాల అనే స్టూడియోలో తన అభిరుచికి అనుగుణంగా మెటీరియల్‌ను మలచడానికి కళాకారుడు ఉపయోగించే సాధనమే కరికులమ్ అని అన్నది?
1) ఎన్ఎస్ఎస్ఇ ఇయర్ బుక్ 1960
2) కన్నింగ్ హామ్ 3) హిరస్ట్, పీటర్స్
4) స్పియర్స్

32. పాఠ్యప్రణాళికను రూపొందించేటప్పుడు అభ్యాసకుని స్వభావం, విషయ స్వభావం, సమాజ స్వభావాన్ని దృష్టిలోకి తీసుకోవాలి అని అన్నది?
1) హిరస్ట్, పీటర్స్ 2) కన్నింగ్ హామ్
3) జాకబ్ సన్ 4) ఎడ్వర్డ్ విక్లర్

33. విద్యా ప్రణాళికలో పొందుపరచాల్సిన 10 మౌళిక అంశాలను పేర్కొన్నది?
1) కొఠారి కమిషన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీబాయి పటేల్ కమిటీ-1977

34. జాతీయ విద్యా విధానం(1986) ప్రకారం పాఠ్య ప్రణాళికలో 10 మౌళిక అంశాల్లో లేని విషయం?
1) పరిసరాల పరిరక్షణ 2) శాస్త్రీయ దృక్పథం
3) సామాజిక వనరుల సద్వినియోగం
4) చిన్న కుటుంబ భావన

35. 1986 జాతీయ విద్యా విధానం సూచన మేరకు దేశ, స్థానిక అవసరాలకు అనుగుణంగా ఎంతెంత శాతం ఉండాలి?
1) 80, 20 2) 20, 80
3) 70, 30 4) 50, 50

36. ఉత్తమ పాఠ్యగ్రంథ రచయితకు సంబంధిత సబ్జెక్టును బోధించడంలో కనీసం ఎన్ని సంవత్సరాల అనుభవం ఉండాలి?
1) 3 2) 5 3) 7 4) 10

37. విద్యా ప్రణాళిక శిశు కేంద్రీకృతంగా ఉండాలని, పరీక్షా విధానంలో సంస్కరణలు తేవాలని సూచించింది?
1) కొఠారి కమిషన్
2) మాధ్యమిక విద్యా కమిషన్
3) జాతీయ విద్యా విధానం-1986
4) ఈశ్వరీ భాయి పటేల్ కమిటీ

38. చేయడం ద్వారా నేర్చుకోవడం అనే సూత్రానికి పాఠ్య ప్రణాళిక ప్రాధాన్యత ఇవ్వడం?
1) కృత్య కేంద్రీకృత సూత్రం
2) సమైక్యతా సూత్రం
3) అనుభవ సామర్థ్య సూత్రం
4) వ్యవస్థీకరణ సూత్రం

39. సమాజ సంప్రదాయాలను, సంస్కృతిని పరిరక్షించి తరవాత తరానికి అందించే విధంగా పాఠ్యప్రణాళిక ఉండటం?
1) దూరదృష్టి సూత్రం 2) వ్యవస్థీకరణ సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) సృజనాత్మక సూత్రం

40. ప్రాథమిక ప్రణాళిక భావి జీవితానికి అవసరమైన తర్ఫీదును ఇవ్వడం అనేది?
1) అనుభవ సామర్థ్య సూత్రం
2) వ్యవస్థీకరణ సూత్రం
3) దూరదృష్టి సూత్రం
4) పరిరక్షణ సూత్రం



ఎ.వెంకటస్వామి
సీనియర్ ఫ్యాకల్టీ

41. ప్రాథమిక స్థాయి నుంచి మాధ్యమిక, ఉన్నతస్థాయి వరకు తగిన క్రమ సంధానాన్ని ఏర్పరుస్తూ పాఠ్యప్రణాళిక విషయాల కూర్పు, క్రమం ఉండటం?
1) వ్యవస్థీకరణ సూత్రం
2) అనుభవ సామర్థ్య సూత్రం
3) మార్పునకు అనువుగా ఉండటం
4) ఏదీ కాదు

42. వరుసగా కొన్ని సంవత్సరాలు ఒకే పాఠ్యాంశాన్ని అధ్యయనం చేసే పద్ధతులు?
1) శీర్షిక విధానం 2) ఏక కేంద్ర పద్ధతి
3) సమైక్య పద్ధతి 4) ప్రక్రియా పద్ధతి

43. 1962-68 అమెరికా అమలు చేసిన (SAPA) Science A Process Approach ఏ పద్ధతికి ఉదాహరణ?
1) ఏక కేంద్ర 2) చారిత్రక
3) ప్రక్రియ 4) శీర్షిక

44.అమెరికాలో ప్రవేశపెట్టిన(1969)లో COPES ఏ పద్ధతికి ఆధారం?
1) ప్రక్రియ పద్ధతి 2) భావన పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) సమైక్య పద్ధతి

45. జీవశాస్త్ర బోధన శాస్త్రీయంగా, ప్రతిభావంతంగా, కచ్చితంగా జరగడానికి తోడ్పడే పద్ధతి?
1) ప్రక్రియ పద్ధతి 2) భావనా పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) శాఖాంతర పద్ధతి

46. గాంధీజీ ప్రతిపాదించిన బేసిక్ విధానంలోని మూల సూత్రం సహ సంబంధం ఆధారంగా రూపొందించిన పద్ధతి?
1) ఏక కేంద్ర పద్ధతి 2) భావన పద్ధతి
3) శాఖాంతర పద్ధతి 4) ప్రక్రియ పద్ధతి

47. ఏ అంశాన్ని తెలుసుకోకపోతే మరొక అంశం సరిగా అవగాహన చేసుకోవడం సాధ్యం కాదో, ఆ అంశాన్నే మొదట చేర్చి దాని జ్ఞానం ఆధారంతో నేర్చుకోదగిన అంశాన్నే తరవాత అమర్చడం?
1) భావన పద్ధతి 2) ఏక కేంద్ర పద్ధతి
3) తార్కిక పద్ధతి 4) చారిత్రక పద్ధతి

48. సరళం నుంచి సంక్లిష్టానికి, తెలిసిన విషయాన్నుంచి తెలియని విషయానికి మూర్త విషయాల నుంచి అమూర్త విషయాలకు అమర్చే పద్ధతి?
1) భావన పద్ధతి 2) తార్కిక పద్ధతి
3) యూనిట్ పద్ధతి 4) చారిత్రక పద్ధతి


49. రుతువులను, మాసాలను అనుసరించే, ఆయా కాలాల్లో అప్పుడు లభించే వృక్ష, జంతు, జాలాలు వాటి జీవన క్రియల ఆధారంగా పాఠ్య ప్రణాళికను తయారు చేసే పద్ధతి?
1) తార్కిక క్రమ పద్ధతి 2) చారిత్రక పద్ధతి
3) భావన పద్ధతి 4) రుతుక్రమ పద్ధతి

50. పాఠ్యపుస్తకం అనేది ముద్రిత రూపంలో ఉండి తరగతి గదిలో ఉపయోగించే మౌళిక బోధనోపకరణం, మొత్తం తరగతికి ఉపయోగపడుతుంది అని అన్నది?
1) సింప్సన్ 2) గూడ్స్ విద్యా డిక్షనరీ
3) కొఠారి కమిషన్ 4) వాగేల్

సమాధానాలు

1) 3	12) 3	23) 2	34) 3	45) 1
2) 4	13) 2	24) 2	35) 1	46) 2
3) 2	14) 1	25) 2	36) 2	47) 3
4) 2	15) 4	26) 4	37) 3	48) 2
5) 1	16) 3	27) 1	38) 1	49) 4
6) 4	17) 1	28) 1	39) 3	50) 1
7) 3	18) 3	29) 4	40) 3	
8) 4	19) 1	30) 2	41) 1	
9) 4	20) 2	31) 2	42) 2	
10) 4	21) 4	32) 3	43) 3	
11) 4	22) 2	33) 3	44) 2	

మీరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళితే అక్కడ ఓ రోబో మీ కంప్లయింట్‌ను స్వీకరించవచ్చు. షాపింగ్ మాల్‌కు వెళితే అక్కడ కూడా మీకు రోబో పోలీస్ ఎదురుకావచ్చు. ఎలా అంటారా? హైదరాబాద్‌కు చెందిన హెచ్-బోట్స్ అనే స్టార్టప్ సంస్థ రోబో పోలీస్‌ను రూపొందించింది. త్వరలోనే ఈ రోబో పోలీస్ విధుల్లో చేరే అవకాశం ఉంది.



రోబో స్పెషల్ పోలీస్

ఇప్పటి వరకు రోబోలను సినిమాల్లోనే చూశాం. ఇంట్లో పనులు చేసి పెట్టే రోబోలు విదేశాల్లో ఉన్నట్లుగా విన్నాం. కానీ ఒక రోబో పోలీస్ విధులు నిర్వర్తించడం, పబ్లిక్‌కు సహాయపడటం ఇదే మొదటిసారి. అందులోనూ ఈ రోబో తయారయింది హైదరాబాద్‌లోనే. 'హెచ్-బోట్స్' అనే స్టార్టప్ సంస్థ ఈ రోబో పోలీస్‌ను తయారు చేసింది. ఈ రోబో పోలీస్ లా అండ్ ఆర్డర్ మాత్రమే కాదు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఇండియన్ పీనల్ కోడ్(ఐపీసీ) సెక్షన్లన్నీ ఈ రోబోకు తెలుసు. నైలాన్ ప్లాస్టిక్‌తో తయారుచేసిన ఈ రోబోలో ఇంకా ప్రత్యేకతలు చాలా ఉన్నాయి. మల్టీ టచ్ స్క్రీన్, అల్ట్రాసోనిక్, ప్రాక్సిమిటీ, టెంపరేచర్ సెన్సర్లున్నాయి. 24 గంటలు పనిచేసే సామర్థ్యం ఈ రోబో సొంతం. అనుమానితులను గుర్తించడం, మెటల్స్‌ను గుర్తించడం చేస్తుంది. ప్రస్తుతానికి ఇంగ్లీష్ భాషను మాత్రమే గుర్తిస్తుంది. త్వరలోనే తెలుగు, హిందీ భాషలు కూడా గుర్తించేలా చేస్తామని కంపెనీ ప్రతినిధులు అంటున్నారు.

ఎక్కడైనా విధులకు సై!

ఈ రోబో తనకు తానుగా కదులుతుంది. ప్రజలను గుర్తిస్తుంది. ఫిర్యాదులను స్వీకరిస్తుంది. బాంబులను గుర్తిస్తుంది. ప్రజలు వేసే ప్రశ్నలకు సమాధానాలు ఇస్తుంది. ఇన్‌బిల్ట్‌గా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను కలిగి ఉంటుందీ రోబో. మాల్స్, రైల్వే స్టేషన్లు, స్ట్రీట్స్, ఎయిర్‌పోర్టుల్లో... ఈ రోబో పోలీస్ అవసరం ఎక్కువగా ఉంటుంది. ఇది అత్యవసర సమయాల్లో పోలీస్ సైరన్ కూడా చేస్తుంది. ఆటోమెటిక్ ఛార్జింగ్ డాక్ స్టేషన్‌ను కలిగి ఉంటుంది. ఇండోర్, అవుట్‌డోర్‌లలో ఎక్కడైనా రోబో సమర్థంగా విధులు నిర్వరిస్తుంది. 'షి'టీమ్స్‌కు సహాయపడుతుంది. రోబోకు కెమెరాలుంటాయి. కావాలనుకున్నప్పుడు లైవ్ వీడియో స్ట్రీమ్‌గా మార్చుకుని చుట్టుపక్కల పరిస్థితులను గమనించవచ్చు. ఆరు భాషల్లో మాట్లాడే సామర్థ్యం ఉంది. ఇంగ్లీష్ ఇన్‌బిల్ట్‌గా ఉంటుంది. ప్రాంతీయ భాషలు టెస్టింగ్ దశలో ఉన్నాయి. ముందుగా హైదరాబాద్‌లో ఈ రోబో పోలీస్‌ను ప్రవేశపెడతారు. తరువాత దేశంలోని అన్ని నగరాల్లో ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నారు.

రోబో ఎత్తు : 5 అడుగుల 4 అంగుళాలు
బరువు : 43 కేజీలు





పద్యం


చిత్త శుద్ధి కలిగి చేసిన పుణ్యంబు
కొంచెమైన నదియు కొదువ కాదు
విత్తనంబు మఱ్ఱివృక్షంబునకు నెంత
విశ్వదాభిరామ వినురవేమ

భావం : మనసు పెట్టి చేస్తే ఏ చిన్న పనైనా సత్ఫలితాలనిస్తుంది. మనసు దానిమీద లేకపోతే అది ఫలించదు. మఱ్ఱిచెట్టు విత్తనము ఎంతో చిన్నది అయినా ఎంతో పెద్ద చెట్టయి విస్తరిస్తుంది. కాబట్టి ఏ పనైనా మనసారా చేయమని భావము.


నోరు తిరుగుతోందా?

If two witches would watch two watches, which witch would watch which watch?

చుక్కలు కలపండి



బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. నార్‌అథ్‌మ ▶ ....
2. ర్‌నాకేదాథ్ ▶ ....
3. నాద్రీథ్‌బ ▶ ....
4. అథ్‌మనార్ ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. gyoa ▶ ....
2. utsolion ▶ ....
3. blpromes ▶ ....
4. eexircse ▶ ....

జవాబులు

పొడుపు కథలు : దీపం,
జంతర్‌మంతర్:
1. అమర్‌నాథ్ 2. కేదార్‌నాథ్
3. బద్రీనాథ్ 4. అమర్‌నాథ్
జంబ్లింగ్‌వర్డ్స్
1. yoga 2. solution
3. problems 4. exercise

పొడుపు కథ

ఇల్లంతా వెలుగు,
బల్లకింద చీకటి

మంచి మాట

మానసిక ప్రశాంతత ఉంటే అన్ని సంపదలూ ఉన్నట్టే!

మీకు తెలుసా?

1) శరీరంలో అతి చిన్న ఎముక చెవిలో ఉంటుంది.
2) మనిషి పాదంలో 26 ఎముకలుంటాయి.

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.ఎలుగుబంటి
2.BEAR
3. भालू



ఈ చిత్రంలో గల 5 తేడాలను కనుక్కోండి



MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00 | **ఈశ్వర్** - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00 | **సంగీత్** - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR 10.00,1.05,4.10,7.15,10.20
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR 10.05,1.25,4.20,7.55,10.50
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
AMEERPET 11.30,1.30,7.45,10.45
SHAMEERPET 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis ATTAPUR 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

CINEPRIDE మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN SHIVA GANGA ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

BVK MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN SHAH SHAHENSHAH చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | **దేవి** ఎ/సి - జనగాం | **రామకృష్ణ** - షాద్‌నగర్ | **నటరాజ్** - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ్

విజయవంతమైన 2వ వారం



శాంతి 70 ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.15

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

PRASADS	10.00,3.30,8.40,11.15	Cinemax AMEERPET	11.15,8.00,10.40
PVR INORBIT MALL	10.40,5.25,8.10,10.50	Cinemax SHAMEERPET	శామీర్‌పేట్ - 1.30,7.30
PVR RK COMPLEX	బంజారాహిల్స్ - 1.50,10.50	Cinépolis KUKATPALLY	ఎ/సి - 11.10,4.50,10.30
PVR CENTRAL MALL	పంజాగుట్ట - 11.00,7.40,10.30	Cinépolis CCPL - MALKAJGIRI	ఎ/సి - 11.10,4.50,10.30
PVR FORUM MALL	10.15,1.35,4.25,8.00,10.50	Cinépolis ATTAPUR	10.30,1.20,3.40,7.15
INOX GVK	ఎ/సి - 2.00,5.20,10.30	Cine Planet	- 10.40,1.50,4.50,7.40,10.30
INOX	కాచిగూడ - 1.15,7.20	MIRAJ	ఎ/సి - 10.45,4.15,11.00

జ్యోతి 70 ఎంఎం ఎ/సి - ఆర్సీపురం 11.00,2.00,6.00,9.00

రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00

స్వప్న కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

T	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 2.00,9.00	Cinetown MIYAPUR	మియాపూర్ - 2.30,6.00,9.15
ASIAN GPR	10.45,1.50,4.50,7.40,10.40	TIVOLI SECUNDERABAD	సికింద్రాబాద్ - 2.00,4.45,10.40
ASIAN CINEPRIDE	11.30,2.45,6.30,9.45	BVK MULTIPLEX	11.00,1.45,7.45,10.00
ASIAN MULTIPLEX	- 11.00,1.50,4.50,7.40	ASIAN SHAH SHAHENSHAH	చింతల్ ఎ/సి - 6.30PM
ASIAN	అత్తాపూర్ - 1.50,7.45,10.40	ASIAN CINEMAS	10.45,1.50,4.35,7.40,10.20
ASIAN RADHIKA	కాప్రా - 1.50,4.45,7.45	GEETHA ASIAN	10.50,1.45,4.40,7.30,10.20
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 9.00	SVC	ప్రతిమ ఎ/సి - కరీంనగర్

రాజ్యలక్ష్మి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

సెలక్ట్ 70 ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00

వరంగల్

జెమిని కాంప్లెక్స్ - వరంగల్
విజయ ఎ/సి - హన్మకొండ
అరవింద్ కళామందిర్ - నర్సంపేట
ముకుంద్ - మహబూబాబాద్
స్వర్ణ కళామందిర్ - జనగాం

ఖమ్మం

శ్రీనివాస - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
విజయభాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామ - ఇల్లందు
వెంకటదుర్గ - అశ్వరావుపేట
లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర
సత్యభాస్కర్ - మణుగూరు

కరీంనగర్

మమత - కరీంనగర్
శ్రీరామా - జగిత్యాల
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ ఎ/సి - సిరిసిల్ల
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - జమ్మికుంట
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
కిన్నెర ఎ/సి - కోరుట్ల
నటరాజ్ - హుజూరాబాద్

నిజామాబాద్

నటరాజ్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
బృందావన్ - ఆర్మూర్

మహబూబ్‌నగర్

వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
సాయిరాజా - షాద్‌నగర్
శ్రీరామ ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూలు
సత్యలక్ష్మి - అచ్చంపేట
మనోహర్ - నారాయణపేట
భువనేశ్వరి ఎ/సి - ఐజా

నల్గొండ

తిరుమల - నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
వసుంధర - భువనగిరి
నవ్య - సూర్యాపేట
రామకృష్ణ - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
అంజిరెడ్డి - చౌటుప్పల్
వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్

నటరాజ్ 70 - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
రామకృష్ణ - బెల్లంపల్లి
తిరుమల - నిర్మల్

మెదక్

సాగర్ 70 ఎ/సి - మెదక్
గంగినేని ఎ/సి - మెదక్
మోహన్ - జహీరాబాద్
వెంకటేశ్వర - సిద్దిపేట
సీతారా ఎ/సి - సంగారెడ్డి
యాదగిరి ఎ/సి - గజ్వేల్

రంగారెడ్డి

శాంతమహల్ - తాండూర్
Fully Renovate with 2k Digital Projection
శైలజ ఎ/సి - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
సాయికృష్ణ ఎ/సి - పరిగి

రాయచూర్

పూర్ణిమ - రాయ్‌చూర్
శరణబస్వేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - మాన్వి
పద్మావతి - కర్టగి

GLOBAL CINEMAS



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.00

ASIAN CINEPRIDE **లక్ష్మీకళ** - మూసాపేట్ 11.0,2.30,6.00,9.30

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.00,9.00

ASIAN GPR	10.40,1.45,4.30,7.40,10.30	Cinemax AMEERPET	అమీర్‌పేట - 10.15,1.00,7.20
ASIAN MULTIPLEX KUKATPALLY	కూకట్‌పల్లి - 10.40,1.30,7.30	Cinemax SHAMEERPET	శామీర్‌పేట - 11.00,4.40
ASIAN	10.30,4.40,7.30,10.30	Cinépolis KUKATPALLY	కూకట్‌పల్లి - 10.30,6.45,9.30
ASIAN RADHIKA	కాప్రా - 10.35,4.35,10.30	Cinépolis CCPL - MALKAJGIRI	సిసిపిఎల్ - 10.00,6.40,10.10
ASIAN SHIVA GANGA	దిల్‌సుఖ్‌నగర్ - 2.15 PM	Cinépolis ATTAPUR	10.30,1.20,7.30,10.45
ASIAN SHAH SHAHENSHAH	చింతల్ - 11.30,6.30	TIVOLI SECUNDERABAD	- 11.00,4.45,7.40,10.20
PVR INORBIT MALL	11.00,4.30,11.00	Cine Planet	10.35,1.20,7.35,10.20
PVR RK COMPLEX	బంజారాహిల్స్ 11.00,7.25	MIRAJ	దిల్‌సుఖ్‌నగర్ - 11.45,7.00
PVR CENTRAL MALL	11.30,5.15,11.00	T	11.15,2.15,9.15
PVR FORUM MALL	1000,1.15,4.30,7.45,11.00	Cinetown MIYAPUR	మియాపూర్ - 11.15,6.15,9.15
PRASADS	ఎన్టీఆర్ గార్డెన్స్ - 8.45,11.30, 2.15,5.30,8.15,10.45	BVK MULTIPLEX	ఎల్.బి.నగర్ 11.00,4.30
		ASIAN CINEMAS	హన్మకొండ - 11.00,4.40,1015
		GEETHA ASIAN	నిజామాబాద్ - 10.30,4.30,10.30
INOX GVK	11.00,2.30,6.00,9.30	SVC	**ప్రతిమ** ఎ/సి - కరీంనగర్
INOX	10.00,3.10,10.10,	S2 CINEMAS	ఎస్2 సినిమాస్ - వరంగల్

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి కాటేదాన్ 2.15 PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00

శ్రీరమణ కాంప్లెక్స్ ఎ/సి - అంబర్‌పేట 6.15,9.15

ఇంద్ర 70 ఎంఎం ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00

రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00

సప్న కాంప్లెక్స్ ఎ/సి - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.00

సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్ 6.00,9.00

శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00

సెన్సేషన్ కాంప్లెక్స్ ఎ/సి - ఖైరతాబాద్ 11.00,2.00

దేవి 70 - వరంగల్
అమృత - హన్మకొండ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం
వెంకటేశ్వర - కరీంనగర్
వెంకటాద్రి - మహబూబ్‌నగర్
దేవి - నిజామాబాద్
పివిఎన్ - నల్గొండ
లక్ష్మి ఎ/సి - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
శ్రీనివాస - జగిత్యాల
శ్రీనివాస - గోదావరిఖని
పరమేశ్వరి - కొత్తగూడెం
వేణుగోపాల్ - పాల్వంచ
శ్రీనివాస - సత్తుపల్లి
సాయిబాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
దేవి ఎ/సి - జడ్చర్ల
పార్థసారథి - కల్వకుర్తి
సత్యలక్ష్మి - అచ్చంపేట
భవాని 70 - కొత్తకోట
ఓంకార్ - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ
తేజ మ్యాక్స్ - సూర్యాపేట
లక్ష్మి 70 - తాండూర్
వెంకట్రామ - మహబూబాబాద్

ASIAN ENTERPRISES — ASIAN ENTERPRISES RELEASE



వెండివెలుగుల చంద్రుడు.. ఎవరిపైనో కోపగించుకున్నట్టు మంగళవారం సాయంత్రం కోమటిచెరువు వద్ద ఎర్రగా కనిపించాడు. –సిద్దిపేట ఫొటోగ్రాఫర్

బీమా కోరేగావ్‌లో

'దళితులపై దాడి సిగ్గుచేటు'

గజ్వేల్, జనవరి 2: మహారాష్ట్రలోని బీమా కోరేగావ్‌లో దళితులు చేపట్టిన విజయ యాత్రపై దాడి సిగ్గుచేటని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పీ.శంకర్ అన్నారు. గజ్వేల్ పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులను మనుషులుగా చూడడానికి నిరాకరిస్తూ అణిచి వేసి పిష్వబ్రాహ్మణ సైన్యంపై మహర్ సైన్యం యుద్ధం చేసి పిష్వాలను ఓడించి 200సంవత్సరాలు పూర్తయిన సంధర్భంగా దేశవ్యాప్తంగా వివిద ప్రాంతాల నుంచి తరలివచ్చిన 20లక్షల మంది దళిత బహుజనుల విజయయాత్రను నిర్వహించి మహర్ సైనికులను స్మరించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజనులు వీరుల చరిత్రను స్మరించుకునేందుకు వస్తే ఓర్వలేక చేపట్టిన దాడి సరికాదన్నారు. నేటి మహారాష్ట్ర బంద్‌కు డీపీఎఫ్ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, పాలకమండలిని నియమించడం పట్ల డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనవెంట డీబీఎఫ్ నాయకులు ఏగొండస్వామి, కిరణ్ తదితరులున్నారు.

'సావిత్రిబాయి జయంతిని

ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి'

గజ్వేల్‌టౌన్, జనవరి 2: సావిత్రిబాయిపూలే జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి పిలుపునిచ్చారు. గజ్వేల్ పట్టణంలోని డీబీఎఫ్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు చదువు నేర్పించిన భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయినీ అయిన సావిత్రిబాయిపూలే జన్మించిన జనవరి 3ను ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాష్ విజయ్

బీజేపీ అధికారంలోకి వచ్చాకే

ఉగ్రవాదం తగ్గుముఖం

బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాష్‌విజయ వర్గీయ

సిద్దిపేట అర్బన్, జనవరి 2: బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని బీజేపీ జాతీయ కార్యదర్శి కైలాష్‌విజయ వర్గీయ అన్నారు. మంగళవారం సిద్దిపేట శివారులోని పొన్నాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. త్వరలో తెలంగాణలో బీజేపీ బలోపేతం అవుతుందని, అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. దేశం కొత్తతరం వైపు చూస్తోందని, అందుకే మొన్న జరిగిన ఎన్నికల్లో బీజేపీని ఘనవిజయంతో గెలిపించారన్నారు. త్రిపుల్ తలాక్ రద్దు నిర్ణయంతో 8లక్షల మంది ముస్లిం మహిళలు ఆనందంగా ఉన్నారన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపడంతో పాకిస్తాన్ వెనక్కి తగ్గిందన్నారు. జీఎస్టీ నోట్ల రద్దు వంటి సాహసోపేతమైన నిర్ణయాలు బీజేపీ చేయడం వల్లనే దేశ జీడీపీ అభివృద్ధి వైపు పయనిస్తోందన్నారు. 2025లో అభివృద్ధిలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంటుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఆడపిల్లలకు వరం అన్నారు. ఇంతకు ముందు మహిళలు హజ్ యాత్రకు వెళ్లేవారు కాదని బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే వారు కూడా వెళ్తున్నారన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ జంగా రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరోత్తమ్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి పాపారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్రరావు, విద్యాసాగర్, గుండ్ల జనార్ధన్, దూది శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





మోతీమాత జాతరలో భక్తులు.. అమ్మవారికి హారతినిస్తున్న గీతారెడ్డి. సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ ఫరీదుద్దీన్, హాజరైన ఎమ్మెల్సీ రాములునాయక్

మోతీమాత జాతరకు పోటెత్తిన భక్తులు

జహీరాబాద్ రూరల్, జనవరి 2: గిరిజనుల ఆరాధ్య దైవం మోతీమాత దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ఉప్పర్‌పల్లి తండాలో మోతీమాత 23వ జాతర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం జరిగిన వేడుకలకు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఆలయం సమీపంలోని వ్యవసాయ పొలాల్లో గుడారాలు వేసుకుని అక్కడే వంటలు వండి ఊరేగింపుతో తీసుకెళ్లి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. జాతరకు విచ్చేసిన మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గీతారెడ్డి మాట్లాడుతూ, గతేడాది తీవ్ర అనారోగ్యానికి గురైన తనకు మోతీమాత ఆశీర్వాదం వల్ల పునర్జన్మ లభించిందని అన్నారు. ఇక్కడ రూ.17 లక్షలతో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్యూనిటీ భవనం నిర్మిస్తే ప్రస్తుత పాలకులు ఇంకా ప్రారంభించలేదని ఆరోపించారు. కాగా, జాతరకు ఎమ్మెల్సీలు ఎండీ ఫరీదుద్దీన్, రాములునాయక్ హాజరయ్యారు. మోతీమాత దర్శనం అనంతరం మాట్లాడారు. టీఆర్ఎస్ ప్రభుత్వం పని చేసే ప్రభుత్వమని, రూ.1.10 కోట్లతో ఇక్కడ త్వరలో బంజారాభవన్ నిర్మిస్తామని తెలిపారు. జాతర కోసం మంత్రి హరీశ్‌రావు రూ.5 లక్షలు ఉదారంగా అందజేశారని తెలిపారు. ఉత్సవాలకు కర్ణాటకలోని చించోలి ఎమ్మెల్యే ఉమేష్‌జాదవ్, ఆర్డీవో అబ్దుల్ హమీద్, డీఎస్పీ నల్లమల రవి, టీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాణిక్‌రావు, టీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు.



హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెబుతున్న దుబ్బాక ఎమ్మెల్యే రామలింగారెడ్డి



లచ్చవ్వకు కొత్త దుస్తులు అందజేస్తున్న గౌతమి తదితరులు

లచ్చక్కను చేరదీసిన జడ్పీటీసీ గౌతమి

దుబ్బాక, జనవరి 2: పేరు లచ్చవ్వ. తెలంగాణ అంటే పిచ్చి ప్రేమ. రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఆమె లాఠీదెబ్బలను సైతం చవిచూసింది. మంత్రి హరీశ్‌రావు అంటే అమితమైన ప్రేమ. అందరూ ఆమెను తెలంగాణ లచ్చక్క అని పిలుస్తారు. అందరికీ ఆమె అంటే అభిమానం. అందరూ తెలిసిన ఆమె మతిస్థిమితం లేనిదానిలా అనాథగా దుబ్బాకలో తిరుగుతుంటుంది. దిక్కూమొక్కూ ఎవరూ లేని ఆమెకు తలా రూపాయి దానం చేస్తారు. ఆ డబ్బులే ఆమెకు తిండిపెడతాయి. ఆమె పరిస్థితిని చూసిన జడ్పీటీసీ సభ్యురాలు గౌతమీ మహేష్ లచ్చక్కను చేరదీశారు. ఆమెకు స్నానం చేయించి కొత్త బట్టలిచ్చారు. చలి నుంచి రక్షణకు స్వెట్టర్, దుప్పటి ఇచ్చారు. రోజా తమ ఇంటికి వచ్చి భోజనం చేయాలని సూచించారు.



సత్సంగ్‌లో మాట్లాడుతున్న శివాచార్య మహారాజ్

హిందువులు బొట్టు, దైవ నామస్మరణ మరవద్దు

బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్య మహారాజ్

రేగోడు, జనవరి 2: ప్రపంచంలోని అన్ని జీవరాశుల్లో కెల్లా మానవ జన్మ శ్రేష్టమైనదని బిచ్కుంద పీఠాధిపతి శ్రీ సోమలింగ శివాచార్య మహారాజ్ అన్నారు. మంగళవారం రేగోడు మండలంలోని ఆర్.ఇటిక్యాల గ్రామంలో 'ఇంటింటికీ హిందూ ధర్మ ప్రచారం' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన హిందూ ధార్మిక సత్సంగ్ కార్యక్రమంలో మాట్లాడారు. మనం చేసిన పాప పుణ్యాలే స్వర్గం, నరకం చూపిస్తాయని అన్నారు. చెడును పక్కనపెట్టి దైవ చింతనతో ధ్యానం చేయాలని సూచించారు. ప్రతి హిందువు కట్టుబొట్టు మరువొద్దని అన్నారు. బొట్టుపెట్టుకుని దైవనామస్మరణ చేయాలని, దైవ దర్శనం చేసుకోవాలని సూచించారు. ప్రతి నెలా ఒక గ్రామంలో హిందూధార్మిక సత్సంగ్ నిర్వహిస్తున్నామని సోమలింగ శివాచార్య మహారాజ్ ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ప్యారారం సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఎల్ఐసీ క్లబ్‌చైర్మన్ ఆధ్వర్యంలో క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



మంత్రాలకు చింతకాయలు రాలవనే నానుడి పూర్వ కాలంలోనే ఉంది. గ్రామాల్లో చేతబడులు నమ్మి నిరక్షరాస్యులు నష్టపోతున్నారనే ఉద్దేశంతో ఆ సూక్తి వాడుకలోకి వచ్చింది. కానీ.. సైన్స్ యుగంలోనూ మంత్రగాళ్లు హల్‌చల్ చేస్తున్నారు. విద్యావంతులు సైతం వారి మాయలో పడుతున్నారు. మంత్రాలకు డబ్బులు రెట్టింపు అవుతాయంటే నమ్మి మోసపోతున్నారు.

- బురిడీల మాయలో విద్యావంతులు
- లక్షలు పోగొట్టుకుంటున్న వైనం
- మంత్రాలకు డబ్బు రెండింతలు అవుతుందని నమ్మకం
- రోగాలు నయం చేస్తామంటూ బాబాల మోసం

బంజారాహిల్స్, జనవరి 2 (ఆంధ్రజ్యోతి)

డబ్బు మీదున్న ఆశతో ధనవంతుల నుంచి పేద, మధ్య తరగతికి చెందిన వారు సైతం బాబాల మాయలో పడి నష్టపోతున్నారు. వీరిలో విద్యావంతులే అధికంగా ఉంటుండం గమనార్హం. నగరవాసుల ఆశలను క్యాష్ చేసుకునేందుకు కర్నాటక, తమిళనాడు, కేరళ నుంచి ప్రత్యేక గ్యాంగ్‌లు ఇక్కడకు దిగుతున్నాయి. అమాయకులను లక్ష్యం చేసుకొని లక్షల రూపాయలు వెనకేసుకుంటున్నాయి. వరుసగా ఈ తరహా మోసాలు జరుగుతున్నా నగరవాసుల్లో మార్పు రాకపోవడం పోలీసులకు ఆందోళన కలిగిస్తోంది. రైస్ పుల్లింగ్, మంత్రాలు, బ్లాక్ మ్యాజిక్ పేరుతో నేరగాళ్లు మాయ చేసి దోచుకుంటున్నారు.

డబ్బును ఆకర్షిస్తుందంటూ

నగరంలో జరుగుతున్న మోసాల్లో రైస్ పుల్లింగ్ ఈ మధ్య బాగా వెలుగులోకి వచ్చింది. పంచలోహాలతో తయారు చేసిన ఓ పాత్రకు డబ్బులు ఆకర్షించే శక్తి ఉందని ముఠా సభ్యులు అమాయకులకు వల వేసి లక్షలాది రూపాయలు తీసుకొని వాటిని అంటగడుతున్నారు. పంచలోహాలతో తయారు చేసిన పాత్రలను బియ్యంలో ఉంచితే సహజంగా అవి కదులుతూ ఉంటాయి. పాత్ర చుట్టూ బియ్యం చేరుతాయి. ఈ ఆకర్షణ శక్తే మోసగాళ్లకు పెట్టుబడిగా మారింది. బియ్యాన్ని ఆకర్షించినట్టే ధనాన్ని కూడా పాత్ర ఆకర్షిస్తుందని నమ్మబలుకుతున్నారు. అంతే కాదు మ్యాజిక్‌తో డెమో ప్రదర్శన ఇస్తారు. దీంతో అమాయకులు నమ్మి డబ్బులు చెల్లిస్తున్నారు. గతేడాది నోట్ల రద్దు సమయంలో నారాయణ అనే ఓ వ్యక్తి తన వద్ద భారీగా డబ్బు ఉందని ఆదాయపు పన్ను శాఖకు సమాచారం ఇచ్చాడు. దీని తాలూకు ట్యాక్స్ కడతానని చెప్పాడు. తీరా ట్యాక్స్ కట్టే సమయం రావడంతో తనకు కోట్ల రూపాయలు రావాల్సి ఉందని, అవి అందాకా కడతానని అధికారులకు చెప్పాడు. నిర్ఘాంతపోయిన అధికారులు గట్టిగా ప్రశ్నించగా తాను రైస్ పుల్లింగ్ యంత్రాన్ని ఇరవై లక్షల రూపాయలకు కొనుగోలు చేసినట్టు చెప్పాడు. దాని ద్వారా కనీసం వంద కోట్లు వస్తాయంటూ చెప్పడంతో ఆదాయపు పన్ను శాఖాధికారులు ఆశ్చర్యపోయారు. ఇటీవలే రైస్ పుల్లింగ్ పేరుతో మరో ముఠా లక్షల రూపాయలు వసూలు చేసి పోలీసులకు చిక్కారు.

డబ్బు రెండింతలవుతుందట

పేద వాళ్లు డబ్బు గల వారు కావాలని, ధనవంతులు కుబేరులు కావాలని మంత్ర గాళ్లను ఆశ్రయిస్తున్నారు. తాము పూజలు చేస్తే డబ్బులు రెండింతలు అవుతాయని నమ్మబలుకుతున్నారు. ముందుగా కొంత డబ్బును పూజలో పెట్టించి వాటికి తమ డబ్బు కలిపి రెండింతలు అయినట్టు నమ్మిస్తున్నారు. ఆ తరువాత పెద్ద యెత్తున డబ్బు పూజలో పెట్టాక వారిని ఏమార్చి వాటితో పారిపోతున్నారు. లైఫ్‌స్టైల్ మధుసూదన్ ఇంట్లో ఇదే జరిగింది. బెంగళూరుకు చెందిన శివస్వామి పూజలు చేస్తే డబ్బు రెట్టింపుఅవుతుందని తెలుసుకొని మధుసూదన్ అతన్ని నగరానికి రప్పించాడు. అనుకున్నట్టుగానే పూజకు ఏర్పాట్లు చేశారు. శివస్వామి కేవలం ఓ టవల్ మీద పూజలో కూర్చున్నాడు. మొదట లక్షన్నర రూపాయలు పెట్టి పూజలు చేశారు. కొద్ది సేపటికి అవి మూడు లక్షలుగా మారాయి. శివస్వామి కేవలం టవల్ మీదనే ఉండటంతో మోసం లేదని నమ్మారు. వాస్తవానికి శివస్వామి తొడల మధ్య డబ్బును దాచి పూజలు చేస్తూ అందరి దృష్టి మరల్చి వాటిని మధుసూదన్ డబ్బుతో కలిపాడు. ఈ విషయం తెలియక మధుసూదన్ పూజలో కోటిన్నర పెట్టాడు. పూజ పూర్తి చేసిన శివస్వామి మత్తు మందు కలిపిన ప్రసాదం పెట్టి డబ్బుతో ఉడాయించాడు. చివరకు పోలీసుల చాకచక్యంతో అతన్ని పట్టుకొని జైల్లో పెట్టారు. శివస్వామి ఈ తరహాలో అనేక మోసాలు చేసినట్టు దర్యాప్తుతో నిర్ధారణ అయింది.

రోగాలు తగ్గేందుకు

అనారోగ్యం నుంచి కోలుకునేందుకు పాతబస్తీకి చెందిన అనేక మంది మంత్రగాళ్లను ఆశ్రయిస్తున్నారు. వేలాది రూపాయల డబ్బులు ఇచ్చి రోగం నుంచి బయటపడేందుకు పూజలు చేయించుకుంటున్నారు. అడపాదడపా ఇలాంటి మంత్రగాళ్ల లీలలు వెలుగులోకి వచ్చినప్పటికి నగరవాసుల్లో మాత్రం మూఢనమ్మకాల పై విశ్వాసం తగ్గటం లేదు. గతేడాది రోగాలు తగ్గిస్తామని మోసం చేసిన సుమారు 12 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కొందరి పై పీడీ యాక్ట్ కూడా నమోదు చేశారు. అయినా మోసాలు మాత్రం తగ్గడం లేదు. టోలిచౌకికి చెందిన అహ్మద్ రోగాలకు మంత్రాల పేరుతో మహిళలను మోసం చేసి బంగారాన్ని కాజేసాడు. ముగ్గురు మహిళలను ఏమార్చి సుమారు కిలోన్నర బంగారాన్ని తీసుకున్నాడు. రోగం తగ్గకపోవడం బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అతన్ని అరెస్టు చేశారు. పాతబస్తీకి చెందిన సయ్యద్ మంత్రించిన నీటి పేరిట స్థానికులను దోచుకున్నాడు చివరకు కటకటాలు లెక్కిస్తున్నాడు.

కోర్టులో నూతన సంవత్సర వేడుకలు

- **జిల్లా కోర్టు ప్రాంగణంలో కేక్ కట్ చేసిన ప్రధాన న్యాయమూర్తి**

సంగారెడ్డి రూరల్, జనవరి 2 : 2018 నూతన సంవత్సర వేడుకలను సంగారెడ్డిలోని జిల్లా కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్ చక్రవర్తి కేక్ కట్ చేసి న్యాయవాదులకు తినిపించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గడచిన 2017 సంవత్సరంలో పాత మంచి జ్ఞాపకాలను మననం చేసుకుంటూ కొత్త సంవత్సరంలో కొత్త ఆలోచనలతో కేసుల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

అనంతరం న్యాయవాదులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరన్నపాటిల్, ప్రధాన కార్యదర్శి రవీందర్, సంయుక్త కార్యదర్శి అనిల్ పాటిల్, క్రీడల కార్యదర్శి దయాకర్‌రెడ్డి, మహిళా కార్యదర్శి నీలిమ, కార్యవర్గ సభ్యులు పి.శివకుమార్, జనార్దన్‌రావు, నిజాముద్దిన్, సుధాకర్‌గౌడ్, మాధవి తదితరులు పాల్గొన్నారు.



జిల్లా కోర్టులో కేకును కట్ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి కల్యాణ్ చక్రవర్తి